Truth of News
RNI NO : APTEL/25/A0239
# సూర్య వాస్తవం
http://www.suryavastavam.in
చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్

అన్నమయ్య జిల్లా | సంపుటి: 01 | సంచిక : 311 | శుక్రవారం 29 మే 2026 | పేజీలు : 8 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi

## ఘనంగా బక్రీద్ వేడుకలు
6



IRS PUBLICATIONS
irspublications12@gmail.com

## సిక్కిం పోలీసులకు విశిష్ట గౌరవం




- పోలీసు కలర్ ప్రదానం చేసిన రాష్ట్రపతి
- ప్రజలకు మార్గదర్శకులుగా పోలీసులు
- సురక్షిత సమాజ నిర్మాణమే లక్ష్యం

2

## ఎన్టీఆర్‌కు ప్రధాని నివాళి





- పేదల గుండెల్లో ఎన్టీఆర్ చిరస్థాయి
- ప్రజాసంక్షేమానికి అంకితభావం
- చిత్రరంగానికి మరపురాని సేవలు

2



## ఎన్టీఆర్ స్ఫూర్తితో ప్రజాపాలన

- హైదరాబాద్‌లో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ
- సంక్షేమం, అభివృద్ధిపై సీఎం రేవంత్ వ్యాఖ్యలు
- తెలంగాణను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్తామన్న సీఎం

హైదరాబాద్ - సూర్య వాస్తవం

ఉక్కు మహిళ ఇందిరా గాంధీ, తెలుగుజాతి గర్వించదగిన నాయకుడు నందమూరి తారక రామారావు స్ఫూర్తితో రాష్ట్రంలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తున్నామని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ అమీర్‌పేట్ మైత్రివనం చౌరస్తాలో ఏర్పాటు చేసిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు విగ్రహాన్ని ఆయన గురువారం ఆవిష్కరించారు. మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, మహమ్మద్ అజారుద్దీన్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ దేశ చరిత్రను చదవాలన్నా, స్ఫూర్తి పొందాలన్నా డాక్టర్ బీఆర్ అంబేద్కర్, ఇందిరా గాంధీ, ఎన్టీఆర్‌లను స్మరించుకోవాలని అన్నారు. ఈ దేశం ఉన్నంతకాలం వారి కీర్తి ప్రతిష్టలు నిలిచిపోతాయని పేర్కొన్నారు. ప్రజా సేవలో వారి పాత్ర చిరస్మరణీయమని కొనియాడారు. ఎన్టీఆర్ నీతి, నిజాయితీ, నిబద్ధత కలిగిన నాయకుడని ముఖ్యమంత్రి అభివర్ణించారు. కులాలు, మతాలు, భాషలకు అతీతంగా ప్రజల మనసుల్లో నిలిచిన నాయకుడని అన్నారు. తెలంగాణ నుంచి అనేక మంది నాయకులకు ఎన్టీఆర్


- మిగతా 2లో..

## ముఖ్యమంత్రి పదవికి సిద్ధారామయ్య రాజీనామా..



### కర్ణాటకలో కీలక రాజకీయ పరిణామం

- డీకే శివకుమార్‌కు మార్గం సుగమం
- బెంగళూరులో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు
- రిటైర్మెంట్ తీసుకోను - సిద్ధారామయ్య



బెంగళూరు- సూర్య వాస్తవం

కర్ణాటక రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తన పదవికి రాజీనామా చేశారు. అధికారిక నివాసం "కావేరి"లో నిర్వహించిన అల్పాహార సమావేశంలో తన నిర్ణయాన్ని మంత్రివర్గ సహచరులకు వెల్లడించినట్లు సమాచారం. గవర్నర్ నగరంలో అందుబాటులో లేకపోవడంతో రాజీనామా లేఖను గవర్నర్ కార్యాలయానికి పంపించినట్లు తెలిపారు. సిద్ధరామయ్య రాజీనామాతో ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తదుపరి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టే అవకాశాలు బలంగా కనిపిస్తున్నాయి. కాంగ్రెస్ అధిష్ఠానం సూచనల మేరకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు సిద్ధరామయ్య తన సహచరులకు వెల్లడించినట్లు సమాచారం. రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా తాను పదవి నుంచి తప్పుకుంటున్నానని ఆయన పేర్కొన్నారు. సిద్ధరామయ్య రాజీనామా వార్త వెలువడగానే బెంగళూరులోని సదాశివనగర్‌లో ఉన్న డీకే శివకుమార్ నివాసం వద్ద సంబ రాలు మొదలయ్యాయి. ఆయన అనుచరులు, అభిమానులు పెద్ద సంఖ్యలో చేరుకుని మిఠాయిలు పంచు కుంటూ నినాదాలు చేశారు.

పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని పోలీ సులు భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. రాజీనామా అనంతరం మీడియాతో మాట్లాడిన సిద్ధరామయ్య, పార్టీ అధిష్ఠానం ఆదేశాలను గౌరవిస్తూ నిర్ణయం తీసు కున్నానని చెప్పారు. కర్ణాటక ప్రజలకు సేవ చేసే అవకాశం రావడం తన అదృష్టమని పేర్కొ న్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల్లో అత్యధిక భాగం అమలు చేశామని వెల్లడించారు. ఐదు ప్రధాన హామీలను మొదటి ఏడాదిలోనే అమలు చేశామని గుర్తుచేశారు.

- మిగతా 2లో..



## నైపుణ్యం గల మానవ వనరులుగా యువత

- జెన్-జీతో మంత్రి లోకేష్

2



## ఇకపై వాట్సాప్‌లో సమన్లు, వారెంట్లు!

- అమలులోకి తీసుకొచ్చిన హైకోర్టు

అమరావతి - సూర్య వాస్తవం

రాష్ట్ర న్యాయవ్యవస్థలో డిజిటల్ విధానాలకు ప్రాధాన్యం ఇస్తూ హైకోర్టు 'ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రానిక్ ప్రక్రియల (జారీ, బట్వాడా, అమలు) నిబంధనలు --2025'ను అమల్లోకి తీసుకొచ్చింది. ఈ నిబంధనల

- మిగతా 2లో..

## హైబ్రీడ్ అయినా ఘన విజయం

- మహానాడుకు 24.50 లక్షల మంది హాజరు
- ముగింపు ప్రసంగంలో సీఎం చంద్రబాబు

అమరావతి - సూర్య వాస్తవం

తప్పని సరి పరిస్థితుల్లో మహానాడును హైబ్రీడ్ విధానంలో నిర్వహించినప్పటికీ ఘన విజయం సాధించిందని రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు అన్నారు. రెండు రోజుల పాటు జరిగిన మహానాడు ముగింపు సందర్భంగా గురువారం సాయంత్రం ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమం హైబ్రిడ్ విధానంలో ఘన విజయాన్ని సాధించిందని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1,875 క్లస్టర్లతో పాటు 12 దేశాల నుంచి కార్యకర్తలు, నాయకులు పాల్గొనడం విశేషమన్నారు. రెండు రోజుల మహానాడుకు 24.50 లక్షల మంది హాజరయ్యారని తెలిపారు. కార్యకర్తలే పార్టీకి బలమని, "కార్యకర్తే అధినేత" అనే నినాదాన్ని ఆచరణలో చూపామన్నారు. రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా 2047 స్వర్ణాంధ్ర విజన్ రూపొం దించామని, యువతకు నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాల కల్పనపై



దృష్టి పెట్టామని టిడిపి అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టుల కోసం

- మిగతా 2లో..



## కలిసే ఉంటాం

- టీడీపీ-జనసేన-బిజెపి కూటమిపై మహానాడు తీర్మానం
- గతంలోనూ బిజెపితో కలిసి ఉన్నాం
- రాష్ట్ర ప్రయోజనాల కోసమే బంధం ?

3లో

సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

# సిక్కిం పోలీసులకు విశిష్ట గౌరవం

## - పోలీసు కలర్ ప్రదానంచేసిన రాష్ట్రపతి
## - ప్రజలకు మార్గదర్శకులుగా పోలీసులు
## - సురక్షిత సమాజ నిర్మాణమే లక్ష్యం

**గ్యాంగ్‌టక్ - సూర్య వాస్తవం**

సిక్కిం పోలీసులకు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము "భారత రాష్ట్రపతి పోలీసు కలర్" పురస్కారాన్ని ప్రదానం చేశారు. గ్యాంగ్‌టక్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఈ గౌరవాన్ని అందజేశారు. దేశ సేవలో విశిష్ట ప్రతిభ కనబరిచిన పోలీసు విభాగాలకు ఈ గౌరవం ప్రదానం చేయడం ఆనవాయితీగా కొనసాగుతోంది. ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మాట్లాడుతూ, పోలీసులు కేవలం చట్ట అమలు సంస్థగానే కాక ప్రజలకు భాగస్వాములు, మార్గదర్శకులుగా కూడా మారాలని సూచించారు. ప్రజలతో మరింత సాన్నిహిత్యం పెంచుకుని విశ్వాసాన్ని బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. సమాజంలో భద్రతతో పాటు బాధ్యతాయుత అవగాహన పెంపొందించడంలో పోలీసుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. నేరస్తులను పట్టుకోవడం మాత్రమే పోలీసు వ్యవస్థ లక్ష్యం కాకూడదని రాష్ట్రపతి స్పష్టం చేశారు. సురక్షితమైన, సామాజిక చైతన్యంతో కూడిన సమాజ నిర్మాణం కూడా పోలీసు వ్యవస్థ ప్రధాన బాధ్యతగా ఉండాలని చెప్పారు. ప్రజల్లో నైతిక విలువలు, సామాజిక బాధ్యత పెంపొందించడంలో పోలీసులు చురుకైన పాత్ర పోషించాలని సూచించారు. సిక్కిం పోలీసు విభాగం సేవలను రాష్ట్రపతి ప్రశంసించారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో వారు చూపుతున్న కట్టుబాటు అభినందనీయమని పేర్కొన్నారు. క్లిష్ట పరిస్థితుల్లో కూడా విధులను సమర్థంగా నిర్వహిస్తూ ప్రజల విశ్వాసాన్ని పొందుతున్నారని కొనియాడారు. కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది, రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులు పాల్గొన్నారు. రాష్ట్రపతి చేతుల మీదుగా విశిష్ట గౌరవం అందుకోవడం సిక్కిం పోలీసులకు గర్వకారణంగా నిలిచింది. కార్యక్రమం ఘనంగా జరిగింది. పోలీసు వ్యవస్థ ఆధునిక సాంకేతికతతో పాటు మానవీయ దృక్పథాన్ని కూడా అవలంబించాలని రాష్ట్రపతి సూచించారు. ప్రజల సమస్యలను అర్థం చేసుకుని వారికి భరోసా కల్పించే విధంగా పనిచేయాలని అన్నారు. సమాజ శాంతి, భద్రతల పరిరక్షణలో పోలీసుల సేవలు అత్యంత కీలకమని పేర్కొన్నారు.

# ఎన్టీఆర్ స్ఫూర్తితో ప్రజాపాలన







(మొదటి పేజీ తరువాయి)

రాజకీయ భిక్ష పెట్టారని గుర్తుచేశారు. ఆయన స్ఫూర్తిని భావితరాలకు అందించేందుకే ఈ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లాలన్న సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. హైదరాబాద్‌లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. ముప్పై వేల ఎకరాల్లో ప్రతిష్టాత్మక భారత్ ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని వెల్లడించారు. ప్రపంచ దిగ్గజ సంస్థలను తెలంగాణకు తీసుకురావడంతో పాటు యువతను ఆ సంస్థల యజమానులుగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని చెప్పారు. రాష్ట్రంలో మూడు కోట్ల ఇరవై నాలుగు లక్షల మందికి సన్నబియ్యం అందిస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. ఎన్టీఆర్ అమలు చేసిన రెండు రూపాయలకే కిలో బియ్యం పథకం తమకు స్ఫూర్తి అని అన్నారు. కూడు, గుడ్డ, నీడ అనే భావనతోనే ప్రస్తుతం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. జనతా వస్త్రాల పథకం స్ఫూర్తితో ఆడబిడ్డలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తున్నామని వివరించారు. ఇందిరమ్మ ఆశీర్వాదం, ఎన్టీఆర్ స్ఫూర్తి ప్రజాపాలనలో ప్రతిఫలిస్తోందని ముఖ్యమంత్రి అన్నారు. మహిళలకు రిజర్వేషన్ల అంశంలో రాజీవ్ గాంధీ, ఎన్టీఆర్ సేవలను గుర్తుచేసుకున్నారు. మహిళలకు ముప్పై మూడు శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ పార్లమెంట్‌లో మద్దతు ఇస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎంపీలు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, ఎన్టీఆర్ కుటుంబ సభ్యులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పదవికి సిద్ధారామయ్య రాజీనామా



(మొదటి పేజీ తరువాయి)

**రిటైర్మెంట్ తీసుకోను**

"జాతీయ రాజకీయాల్లోకి రావాలని హైకమాండ్ అడిగింది. రాజ్యసభ సీటు ఆఫర్ చేసింది. కానీ, నేను సున్నితంగా తిరస్కరించా. జాతీయ స్థాయి రాజకీయాలపై నాకు ఆసక్తి లేదు. అయితే, రాజకీయాల నుంచి వైదొలిగే ప్రసక్తే లేదు. ప్రజలు నన్ను ఐదేండ్ల కాలానికి ఎన్నుకున్నారు. ఇంకా రెండేండ్లు మిగిలి ఉన్నాయి. అప్ప టివరకు ఎమ్మెల్యేగానే కొనసాగుతా" అని స్పష్టం చేశారు.

**పొరపాటుగా రాజకీయాల్లోకి వచ్చా..**

ఈ సందర్భంగా సిద్ధరామయ్య తన రాజకీయ ప్రస్థానాన్ని, గుర్తుచేసుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. "నేను పొరపాటున రాజకీయాల్లోకి వచ్చా. మా కుటుంబంలో అంతకుముందు ఎవరూ రాజకీయాల్లో లేరు. 2006లో కాంగ్రెస్‌లో చేరినప్పటి నుంచి హైకమాండ్ నన్ను ఆదరించింది. సీఎం అవుతానని కలలో కూడా అనుకోలేదు. అలాంటిది ముఖ్యమంత్రిగా, ప్రతిపక్ష నేతగా రెండేసిసార్లు సేవలందించా. మ్యానిఫెస్టోలో ఇచ్చిన 160 హామీల్లో 158 నెరవేర్చా. మొదటి ఏడాదిలోనే ఐదు గ్యారెంటీలు అమలు చేశా. నాపై ప్రతిపక్షాలు వదంతులు ప్రచారం చేశాయి. కానీ, నా రాజకీయ జీవితం తెరిచిన పుస్తకం. పదవి, డబ్బు కోసం ఏనాడూ పాకులాడలేదు" అని సిద్ధరామయ్య వివరించారు. సిద్ధరామయ్య గురువారం సాయంత్రం ఢిల్లీ వెళ్లనున్నట్లు సమాచారం. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో భేటీ కానున్నారు. కర్ణాటక కాంగ్రెస్ ఎమ్మెల్యేల సమావేశానికి సంబంధించి నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం. సిద్ధరామయ్య స్థానంలో రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా డీకే శివకుమార్ బాధ్యతలు చేపట్టడం దాదాపు ఖాయమైనట్లు కనిపిస్తోంది. శనివారం జరిగే సీఎల్పీ సమావేశంలో కొత్త శాసనసభాపక్ష నేతను ఎన్నుకునే అవకాశం ఉంది. ప్రమాణస్వీకార కార్యక్రమంపై ఎలాంటి అధికారిక ప్రకటన ఇంకా వెలువడలేదు

**అధిష్టానం ఆదేశాల మేరకే**

కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం సూచనలతో సీఎం పదవికి రాజీనామా చేశా. హైకమాండ్ ఆదేశాలకు అందరం కట్టుబడి ఉంటాం. రాష్ట్ర ప్రయోజనాల కోసమే పదవి నుంచి వైదొలిగా. నిబంధనల ప్రకారం ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశా. దాన్ని గవర్నర్ ఆమోదిస్తారనే విశ్వాసం ఉంది. అసెంబ్లీలో కాంగ్రెస్‌కు సంపూర్ణ మెజార్టీ ఉంది. రాజ్యాంగబద్ధంగా కొత్త ప్రభుత్వం ఏర్పడుతుంది. ప్రభుత్వ నిర్వహణలో నాకు సహకరించి న అందరికీ ధన్యవాదాలు. సీఎంగా నాకు అవకాశమి చ్చిన సోనియా, రాహుల్, ఖర్గేకు కృతజ్ఞతలు. అని సీఎం సిద్ధరామయ్య రాజీనామా అనంతరం మీడియాకు చెప్పారు. ఆ సమయంలో ఆయన వెంట మంత్రులు డీకే శివకుమార్, పరమేశ్వర ఉన్నారు.



# ఎన్టీఆర్‌కు ప్రధాని నివాళి

## - పేదల గుండెల్లో ఎన్టీఆర్ చిరస్థాయి
## - ప్రజాసంక్షేమానికి అంకితభావం
## - చిత్రరంగానికి మరపురాని సేవలు

**న్యూఢిల్లీ - సూర్య వాస్తవం**

విశ్వవిఖ్యాత నట సార్వభౌముడు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ జయంతి సందర్భంగా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఘన నివాళులు అర్పించారు. పేదలు, అణగారిన వర్గాలకు గౌరవం తీసుకురావడమే లక్ష్యంగా ఎన్టీఆర్ జీవితాంతం పనిచేశారని కొనియాడారు. ప్రజల కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ప్రజాసంక్షేమం, సుపరిపాలన పట్ల ఎన్టీఆర్‌కు ఉన్న అంకితభావం పేదల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయిందని మోదీ అన్నారు. సామాన్య ప్రజల అభ్యున్నతే ఎన్టీఆర్ లక్ష్యమని చెప్పారు. రాజకీయాల్లో ప్రజా కేంద్రిత పాలనకు ఎన్టీఆర్ కొత్త దిశను చూపించారని అభిప్రాయపడ్డారు. ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ ఆలోచనలు ఇప్పటికీ ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తున్నాయని తెలిపారు. తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహానేత ఎన్టీఆర్ అని మోదీ పేర్కొన్నారు. ప్రజల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంలో ఆయన పాత్ర అపారమని అన్నారు. రాజకీయ నాయకుడిగానే కాక సామాజిక చైతన్యవేత్తగా కూడా ఎన్టీఆర్ ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేశారని కొనియాడారు. చిత్ర పరిశ్రమకు ఎన్టీఆర్ అందించిన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని మోదీ తెలిపారు. పురాణ, చారిత్రక పాత్రల్లో ఆయన నటన అపూర్వమని అన్నారు. తెరపై ఎన్టీఆర్ చూపించిన అభినయం కోట్లాది మంది అభిమానులను సంపాదించిపెట్టిందని పేర్కొన్నారు. భారతీయ చిత్రరంగ చరిత్రలో ఎన్టీఆర్ ప్రత్యేక అధ్యాయంగా నిలిచిపోయారని వ్యాఖ్యానించారు. ఎన్టీఆర్ జీవితం ఎంతో మందికి స్ఫూర్తిదాయకమని మోదీ అన్నారు. ప్రజాసేవ పట్ల ఆయనకున్న నిబద్ధత యువతకు ఆదర్శమని చెప్పారు. పేదల సంక్షేమం కోసం ఎన్టీఆర్ కన్న కలలను సాకారం చేయడానికి జాతీయ ప్రజాస్వామ్య కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా పలువురు రాజకీయ నాయకులు, సినీ ప్రముఖులు ఆయనకు నివాళులు అర్పించారు. తెలుగు రాష్ట్రాల్లో ఎన్టీఆర్ సేవలను గుర్తుచేసుకుంటూ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. తెలుగు ప్రజల గుండెల్లో ఎన్టీఆర్ చిరస్థాయిగా నిలిచిపోతారని నాయకులు పేర్కొన్నారు.

# హైబ్రీడ్ అయినా ఘన విజయం

(మొదటి పేజీ తరువాయి)

రూ.40 వేల కోట్లతో ప్రణాళికలు సిద్ధం చేశామని, గోదావరి-కావేరి అనుసంధానంపై ప్రయత్నాలు చేస్తున్నామని వెల్లడించారు. రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీ, సోలార్ రూఫ్‌టాప్ ప్రోత్సాహానికి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. విద్యుత్ ఛార్జీలు పెంచబోమన్న హామీని నిలబెట్టుకున్నామన్నారు. భవిష్యత్తులో మరింత తగ్గించే దిశగా కృషి చేస్తున్నామని తెలిపారు. కార్యకర్తల సంక్షేమం కోసం రూ.160 కోట్ల మేర ఖర్చు చేశామని వెల్లడించారు. యువత అవకాశాలను అందిపుచ్చుకునేందుకు ఎఐ, క్వాంటం టెక్నాలజీల్లో యువతకు శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వ పాలనలో రాష్ట్రం ఆర్థికంగా దెబ్బతిన్నదని విమర్శించిన సిఎం, కేంద్ర సహకారంతో అమరావతి, పోలవరం వంటి కీలక ప్రాజెక్టులను తిరిగి గాడిలో పెట్టామని పేర్కొన్నారు. గత పాలకులు చేసిన అప్పుల భారం నుంచి రాష్ట్రాన్ని బయటపడేయడానికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. నైతిక విలువలను పాటిస్తూ ప్రజలకు ఆర్థికంగా బలాన్ని ఇవ్వడం మా లక్ష్యమని పేర్కొన్నారు. గడచిన 23 నెలల్లో రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకొచ్చామని, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల్లో దేశంలోకి వచ్చిన వాటిలో 25 శాతం రాష్ట్రానికి వచ్చాయని తెలిపారు. గూగుల్, ఆర్సెలార్ మిట్టల్ వంటి సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులకు ముందుకు రావడం విశ్వాసానికి నిదర్శనమన్నారు. మహిళల రాజకీయ సాధికారతపై ప్రత్యేక దృష్టి పెట్టామని, టీడీపీలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ప్రకటించారు. ఈ నిర్ణయాన్ని పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ ప్రతిపాదించారని చెప్పారు. విపక్ష వైసిపిపై విమర్శలు చేసిన చంద్రబాబు, ఫేక్ ప్రచారాలు, సోషల్ మీడియా దుష్ప్రచారాలతో ప్రజల్లో అశాంతి సృష్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. 'గొడ్డలి పార్టీ అధికారంలోకి రావద్దు.. ఎన్‌డిఎ మళ్లీ మళ్లీ రావాలి' అనే నినాదంతో ముందుకు సాగాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఎన్‌డిఎ భాగస్వామ్య పార్టీలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల నుంచి 2029 సార్వత్రిక ఎన్నికల వరకు సమష్టిగా పనిచేసి విజయాలు సాధించాలని కార్యకర్తలకు సూచించారు.

# ఇకపై వాట్సాప్‌లో సమన్లు, వారెంట్లు!

(మొదటి పేజీ తరువాయి)

ప్రకారం ఇకపై కోర్టు సమన్లు, వారెంట్లు వాట్సాప్, సిగ్నల్, టెలిగ్రామ్, ఈమెయిల్ వంటి డిజిటల్ మాధ్యమాల ద్వారా నిందితులు, సాక్షులు, బాధితులకు పంపించనున్నారు. దీంతో 'సమన్లు అందలేదు', 'ఊరిలో లేను' వంటి కారణాలతో తప్పించుకునే అవకాశాలు తగ్గనున్నాయి. కేసుల విచారణలు వేగంగా పూర్తయ్యే అవకాశం ఉంది. మెసేజ్ డెలివరీ అయినట్లు చూపే స్క్రీన్‌షాట్ లేదా ఈమెయిల్ డెలివరీ రిపోర్టును అధికారిక సాక్ష్యంగా కోర్టులు పరిగణిస్తాయి. కోర్టు జారీ చేసే ప్రతి ఎలక్ట్రానిక్ సమనుపై డిజిటల్ ముద్ర, డిజిటల్ సంతకం తప్పనిసరిగా ఉంటుంది. పోలీసులు అరెస్టు లేదా విచారణ సమయంలోనే నిందితులు, సాక్షుల ఫోన్ నెంబర్లు, ఈమెయిల్ వివరాలను సేకరించి సిసిటిఎన్ఎస్‌లో నమోదు చేయాలి. బాధితులు, సాక్షుల వివరాలు గోప్యంగా ఉంచాలని హైకోర్టు స్పష్టం చేసింది. ఒకవేళ ఫోన్ నంబర్ లేదా ఈమెయిల్ అందుబాటులో లేకపోతే పాత పద్ధతిలోనే సమన్లు అందజేస్తారు. కేస్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ (సిఐఎస్), సిసిటిఎన్ఎస్ పరస్పరం అనుసంధానం కావడంతో కోర్టు ఉత్తర్వులు వెంటనే పోలీసులకు చేరనున్నాయి. సమన్ల ప్రింటవుట్‌కూ అసలు పత్రంతో సమాన విలువ ఉంటుందని నిబంధనల్లో పేర్కొన్నారు. ఇటీవల హైకోర్టు రూపొందించిన ఈ నిబంధనలను రాష్ట్ర ప్రభుత్వం గెజిట్‌లో ప్రచురించింది.

## నైపుణ్యం గల మానవ వనరులుగా

# యువత

### - జెన్-జీతో మంత్రి లోకేష్

**అమరావతి - సూర్య వాస్తవం**

యువతను నైపుణ్యం కలిగిన మానవ వనరులుగా తీర్చిదిద్దుతామని టిడిపి కార్యనిర్వాహక అధ్యక్షులు, విద్య శాఖ మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు. పార్టీ కేంద్ర కార్యాలయంలో మహానాడు సందర్భంగా జెన్-జీతో ఆయన ప్రత్యేకంగా గురువారం సమావేశమై యువత అభిప్రాయాలు తెలుసుకున్నారు. జెన్ -- జీ ప్రశ్నలకు సమాధానాలు చెప్పారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ., రాష్ట్రానికి ఎఐ, క్వాంటం టెక్నాలజీలు వస్తున్నాయని, మారుతున్న కాలానికి అనుగుణంగా కరిక్యులమ్ లో మార్పులు చేయాల్సిన అవసరం ఉందని చెప్పరు. ఉన్నత విద్యలో ఇప్పటికే పెద్దఎత్తున సంస్కరణలు తీసుకువచ్చామని చెప్పారు. పారిశ్రామిక అభివృద్ధి వేగవంతం కోసం ప్రజా ప్రభుత్వం క్లస్టర్ బేస్డ్ విధానంతో ముందుకు వెళ్తోందని వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే 22 పారిశ్రామిక క్లస్టర్లను గుర్తించామని, డేటా, ఐటీ, క్వాంటం, ఆటోమోటివ్, రెన్యూవబుల్ ఎనర్జీ వంటి క్లస్టర్లు ఏర్పాటుచేస్తున్నామన్నారు. ఒకేచోట ప్రధాన పరిశ్రమలతో పాటు అవసరమైన అనుబంధ పరిశ్రమలను నెలకొల్పడంతో ఎకోసిస్టమ్ నిర్మిస్తున్నట్లు చెప్పారు. పరిశ్రమలకు అవసరమైన మానవ వనరుల కోసం స్కిల్ డెవలప్‌మెంట్‌పై ప్రత్యేక దృష్టిసారించినట్లు తెలిపారు. రాష్ట్రానికి ఇప్పటివరకు రూ.23 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయి. గూగుల్, ఆర్సెలార్ మిట్టల్, రిలయన్స్ వంటి సంస్థలు పెద్దఎత్తున పెట్టుబడులు పెడుతున్నాయన్నారు. వచ్చిన అవకాశాలను యువత సద్వినియోగం చేసుకోవాలని, ఒకే రాష్ట్రం, ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ మా విధానం అని స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో ఫేక్ కంటెంట్ ను ఎక్కువగా వ్యాప్తి చేస్తున్నారు. డిఎస్సిపై ప్రతిపక్ష నేత నిరాధార ఆరోపణలు చేసి బెంగళూరుకు పారిపోయారని విమర్శించారు. యువత తమకు నచ్చిన రంగంలో విజయం సాధించాలంటే కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. యువత రాజకీయాల్లోకి రావాలి. తెలుగుదేశం పార్టీ యువతకు అనేక అవకాశాలు కల్పిస్తోందన్నారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు అంతా కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. మహిళా సాధికారత ప్రతి ఇంటి నుంచి మొదలవ్వాలి. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వేమూరి సాత్విక్, చరణ్ యాదవ్, సత్యసాయి పవన్ కుమార్, ఖ్యాతివర్ధిని పాల్గొన్నారు.

## మహిళలు, యువత అవసరాలపై దృష్టి

### - చిట్ చాట్‌లో నారా లోకేష్



**అమరావతి - సూర్య వాస్తవం**

ప్రస్తుత మహానాడులో మహిళలు, యువతకు అవసరమైన అంశాలపై ప్రధానంగా దృష్టి పెట్టామని టిడిపి కార్యనిర్వాహక అధ్యక్షులు, మంత్రి నారా లోకేష్ వెల్లడించారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ టిడిపి అమలు చేయడం చారిత్రాత్మక నిర్ణయమని పేర్కొన్నారు. మహానాడులో మీడియాతో చిట్ చాట్‌లో లోకేష్ మాట్లాడుతూ.. పార్టీ పరంగా ఇప్పటికే ఈ నిర్ణయాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. గతంలోను మహిళలకు పెద్దపీట వేసినట్లు చెప్పారు. అనిత, శిరీష, గల్లా మాధవి వంటి కొత్త నాయకత్వానికి అవకాశం కల్పించామని వెల్లడించారు. పార్టీలో ఎప్పటికప్పుడు సంస్కరణలు కొనసాగుతూనే ఉంటాయని తెలిపారు. గత మహానాడులో ఆరు సూత్రాలను తీసుకొచ్చామన్నారు. నాయకత్వం ఒక్కసారిగా తయారుకాదని, కింది స్థాయి నుంచి నాయకత్వాన్ని బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. డీఎస్సీ నియామకాలను 150 రోజుల్లో పారదర్శకంగా పూర్తి చేశామని, కోర్టు కేసులు, అడ్డంకులు వచ్చినప్పటికీ భర్తీ ప్రక్రియను పూర్తి చేశామని తెలిపారు. కొత్త పెన్షన్ల వెరిఫికేషన్ కొనసాగుతోందని, జూన్ నెలలో వాటిని మంజూరు చేస్తామని చెప్పారు. పార్టీలో ఎదుగుదలకు అవకాశాలు ఉండాలని, తాను ప్రధాన కార్యదర్శిగా అదే దిశగా పనిచేశానన్నారు. వైసిపి పాలనలో స్థానిక సంస్థల ఎన్నికల్లో నామినేషన్ పత్రాలు లాక్కొని అక్రమ ఏకగ్రీవాలు చేశారని ఆరోపించారు. టిడిపి మాత్రం అలాంటి చర్యలకు పాల్పడదని, ప్రజాస్వామ్య పద్ధతిలోనే ముందుకు వెళ్తుందని తెలిపారు. ఎవరైనా స్వేచ్ఛగా ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు

## ఘనంగా పరిటాల సునీత పుట్టినరోజు వేడుకలు



**అనంతపురం - సూర్య వాస్తవం :** మాజీ మంత్రి రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పుట్టినరోజు వేడుకలు కురుకుంట నారాయణస్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీ ఎమ్మార్పీఎస్ రాయలసీమ జిల్లాల అధ్యక్షులుయు రమణ మాదిగ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం అయన మాట్లాడుతూ.....ప్రజల కష్టాల్లో అండగా నిలిచే నాయకురాలు, పరిటాల రవి ఆశయాలను ముందుకు తీసుకెళ్తున్న ధీర వనిత మన సునీతమ్మ. మీరు ఆయురా రోగ్యాలతో, సుఖసంతోషాలతో చిరకాలం ప్రజాసేవలో కొనసాగాలని అయన ఆకాంక్షంచారు

# కలిసే ఉంటాం

- టీడీపీ-జనసేన-బిజెపి కూటమిపై మహానాడు తీర్మానం
- గతంలోనూ బిజెపితో కలిసి ఉన్నాం
- రాష్ట్ర ప్రయోజనాల కోసమే బంధం ?

**అమరావతి - సూర్య వాస్తవం**

రాష్ట్రంలో తెలుగుదేశం-జనసేన-బిజెపి కూటమి కలిసే ముందుకు సాగుతుందని టిడిపి స్పష్టం చేసింది. ఈ మేరకు మహానాడు రెండవ రోజున రాజకీయ తీర్మానాన్ని ఆ పార్టీ ఆమోదించింది. 'గడిచిన రెండేళ్లలో కూటమి మైత్రి బంధం మరింత బలపడింది. ప్రధాని మోడీ మన అధినేత చంద్రబాబు, యువనేత లోకేష్ చూపుతున్న ప్రేమాభిమానాలు వెలకట్టలేనివి. జన సేనాని పవన్ కళ్యాణ్ కూటమి ఐక్యతకు, పాలన జనరంజకంగా సాగడానికి అందిస్తున్న సంపూర్ణ మద్దతు మరువ లేనిది. ఈ రాష్ట్రానికి కనీసం 15 సంవత్సరాలు చంద్రబాబు గారి పాలన అవసరమని పదే పదే ఆయన చెబుతుండడం కూటమి ఐకమత్యానికి తిరుగులేని సంకేతం. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో, దేశంలో ఎన్డీయే కూటమి భవిష్యత్తులో మరింత బలపడుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు.- తీర్మానంలో పేర్కొన్నారు. బిజెపితో బంధాన్ని గురించి వివరిస్తూ 'తెలుగు జాతి ఆత్మగౌరవ నినాదంతో మొగ్గ తొడిగిన తెలుగుదేశం జాతీయ దృక్పథంతో ముందుకు సాగుతోంది. జాతీయ రాజకీయాల్లో క్రియాశీల పాత్ర పోషిస్తూనే, కాంగ్రెసేతర ప్రభుత్వాల ఏర్పాటుకు ఇతోధికంగా కృషి చేసింది. ఎన్ డిఎ పాలకులైన నాడు వాజ్‌పేయి, నేడు నరేంద్ర మోడీ ప్రభుత్వాలకు నమ్మకమైన భాగస్వామిగా టిడిపి నిలిచింది. రాష్ట్ర ప్రజల క్షేమం కోరి విశాల దేశ ప్రయోజనాల కోసం గత ఎన్నికల్లో ఎన్డీయే కూటమితో జతకట్టాం. గతంలో అనేక సందర్భాల్లో రాష్ట్రంలోనూ, దేశంలోనూ కూటములను ఏర్పాటు చేశాం. ఎన్డీయేతో గతంలోనూ కలిసి పనిచేసాం. ప్రధాని నరేంద్ర మోడీ దేశ ప్రతిష్టను ప్రపంచవ్యాప్తంగా పెంచేందుకు నిరంతరాయంగా శ్రమిస్తున్నారు. ఆయన నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో ప్రగతి పథాన దూసుకెళుతుంది.- అని తెలిపింది. 'రాష్ట్రం లో తెలుగు దేశం -- జనసేన -- బిజెపి కూటమిని గత సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు నిండు మనసుతో ఆశీర్వదించారని, కూటమికి 164 స్థానాలివ్వడం, వైసిపిని 11 స్థానాలకే పరిమితం చేయడం దీనికి నిదర్శనమని రాజకీయ తీర్మానం తెలిపింది.

**మళ్లీ అధికారంలోకి వస్తాం ...**

వచ్చే 2029 ఎన్నికల్లో రాష్ట్రంలో అధికారంలోకి రావడమే లక్ష్యంగా జనరంజక పాలన సాగిస్తామని తెలుగుదేశం పార్టీ మహానాడు గురువారం రెండవ రోజు రాజకీయ తీర్మానం ఆమోదించింది. ఏ ప్రభుత్వం అయినా ఎక్కువ కాలం పాలన సాగిస్తేనే రాష్ట్ర ప్రగతి సాధ్యమవుతుందని, ఒక్క ఛాన్స్ పేరుతో రాష్ట్రం 25 ఏళు వెనక్కి వెళ్లిందని, మళ్లీ ఇప్పుడిప్పుడే ప్రజలు స్వేచ్ఛాయుత వాతావరణంలో జీవిస్తున్నారని పేర్కొంది మంచి ప్రభుత్వంలో సంక్షేమం, అభివృద్ధిని కళ్ళారా చూస్తున్నారని, అమలు చేస్తున్న పథకాలతో ప్రతి ఇంట్లో కొత్త వెలుగులు విరాజిల్లుతున్నాయని, గొడ్డలి పార్టీ తప్పుడు ప్రచారాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ 2029 లో తిరిగి అధికారంలోకి వచ్చే విధంగా ప్రజారంజక పాలన సాగిస్తూ రాష్ట్రాభివృద్ధికి పాటుపడతామని మహానాడు తీర్మానించింది.

**ఇంకా తీర్మానంలోని ముఖ్యాంశాలు...**

'2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దడమే టిడిపి లక్ష్యం. స్వర్ణాంధ్ర నిర్మాణం కోసం ప్రతి కార్యకర్త, ప్రతి ప్రజాప్రతినిధి అంకిత భావంతో పనిచేయాలని ఈ మహానాడు పిలుపునిస్తోంది. అభివృద్ధి, సంక్షేమం, పారదర్శక పాలన, ప్రజా భాగస్వామ్యంతో రాష్ట్రాన్ని కొత్త శిఖరాలకు తీసుకెళ్లేందుకు టిడిపి ప్రభుత్వం సంపూర్ణ కట్టుబాటుతో ముందుకు సాగుతుందని ప్రకటిస్తోంది. - అని పేర్కొన్నారు.

**కాంగ్రెస్‌పై పోరాటం**

'తెలుగు నాట కాంగ్రెస్ పాలనలో అవినీతి, ఆశ్రిత పక్షపాతం పెరిగి, భవిష్యత్తు దుర్భరంగా మారిన వేళ ఉదయించిన వెలుగు కిరణం తెలుగు దేశం. మూడున్నర దశాబ్దాల అప్రతిహత కాంగ్రెస్ పాలనలో అవినీతి, బంధు ప్రీతి పెరిగి, ప్రజలు ముఖ్యంగా మహిళలు, రైతులు, యువకులు, బలహీన వర్గాల వారికి ప్రభుత్వంలో కనీస భాగస్వామ్యం లేకుండా పోయింది. ఢిల్లీ కాంగ్రెస్ పెత్తందార్ల మితిమీరిన జోక్యం, అడుగడుగునా తెలుగు వారి ఆత్మగౌరవం దెబ్బతింటున్న వైనం ప్రతి తెలుగు గుండెను పిండేశాయి. అన్ని వర్గాల వారు తీవ్ర నిరాశ నిస్పృహల మధ్య కొట్టుమిట్టాడుతున్న తరుణంలో 1982 మార్చి 28 న నందమూరి తారక రాముడు తెలుగు దేశం పార్టీని ప్రకటించడం రాజకీయాల్లో సంచలనం సృష్టించింది. ఎన్టీఆర్ "సమాజమే దేవాలయం -- ప్రజలే దేవుళ్లు" అనే నినాదంతో కూడిన పేదల సంక్షేమ సిద్ధాంతానికి, చంద్రబాబు దార్శనికత కలిగిన "సమర్థవంతమైన సుపరిపాలన, ఐటి -- నాలెడ్జ్ ఎకానమీ సంస్కరణల" అభివృద్ధి నమూనాకు ఒక వారధిలా తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ పోరాట స్ఫూర్తి, ప్రజలకు సేవ చేయాలనే తపన నిలుస్తోంది.-

**సూపర్‌సిక్స్‌తోప్రగతి**

'కూటమి ప్రభుత్వ సంకల్పమైన 'సూపర్ సిక్స్' పథకాలు ఆంధ్రప్రదేశ్ ప్రగతికి, ప్రతి ఇంటి ఆర్థిక పురోభివృద్ధికి సరికొత్త దిక్సూచిగా నిలిచాయి. రైతే రాష్ట్రానికి వెన్నెముక అనే నమ్మకంతో సాగునీటి ప్రాజెక్టుల పూర్తి, వ్యవసాయానికి అవసరమైన నీటి వనరుల కల్పన, రైతుకు గిట్టుబాటు ధర, వ్యవసాయ ఆధారిత పరిశ్రమల ప్రోత్సాహం వంటి అంశాలకు ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యం ఇచ్చాం. సూపర్ సిక్స్' హామీల ద్వారా మహిళా సాధికారతకు, భద్రతకు పెద్దపీట వేశాం- అని పేర్కొన్నారు.

# గంగా నదిలో పడవ బోల్తా

- బిహార్‌లో ఘోర ప్రమాదం
- ఏడుగురు గల్లంతు
- సహాయక చర్యలు కొనసాగింపు

**పాట్నా - సూర్య వాస్తవం**

బిహార్ రాష్ట్రంలో ఘోర పడవ ప్రమాదం చోటు చేసుకుంది. పాట్నా జిల్లా బార్హ్ ఉపవిభాగ పరిధిలోని ఉమానాథ్ ఘాట్ వద్ద గంగా నదిలో ప్రయాణికులతో వెళు న్న పడవ బోల్తా పడింది. ఈ ప్రమాదంలో పలువురు గల్లంతైనట్లు అధికారులు వెల్లడించారు. స్థానిక అధికారుల వివరాల ప్రకారం గురువారం గంగా నదిలో పద్నాలుగు మంది ప్రయాణికులతో వెళ్తున్న చిన్న పడవ ఒక్కసారిగా అదుపుతప్పి బోల్తా పడింది. నదిలో నీటి ప్రవాహం ఎక్కువగా ఉండటం, బలమైన గాలులు, అలల ధాటితో పడవ తిరగబడినట్లు అధికారులు తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే అక్కడ ఉన్న ప్రజలు సహాయక చర్యలు ప్రారంభించారు. పడవ బోల్తా పడటాన్ని గమనించిన స్థానికులు ఇతర చిన్న పడవల సహాయంతో కొందరు ప్రయాణికులను రక్షించారు. ఈ ఘటనలో ఏడుగురు గల్లంతైనట్లు సమాచారం. సమాచారం అందుకున్న అధికారులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలను వేగవంతం చేశారు. నదిలో గల్లంతైన వారికోసం రాష్ట్ర విపత్తు స్పందన దళం బృందాలు గాలింపు చర్యలు చేపట్టాయి. గంగా నదిలో విస్తృ తంగా



శోధన కొనసాగిస్తున్నట్లు అధికారులు తెలిపారు. గల్లంతైన వారిలో ఇద్దరి మృతదేహాలు లభించినట్లు బార్హ్ ఉప పోలీస్ అధికారి రామకృష్ణ వెల్లడించారు. పడవ ప్రమాద సమయంలో అందులో మొత్తం పద్నాలుగు మంది ఉన్నట్లు అధికారులు గుర్తించారు. వీరిలో ఏడుగురిని సురక్షితంగా బయటకు తీసినట్లు తెలిపారు. మిగిలిన వారి కోసం గాలింపు చర్యలు కొన సాగుతు న్నాయని పేర్కొన్నారు. ప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాలపై అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనతో ప్రాంతంలో విషాద వాతావరణం నెలకొంది. నదుల్లో ప్రయాణించే సమయంలో భద్రతా చర్యలు తప్పనిసరిగా పాటించాలని అధికారులు సూచిస్తు న్నారు. ప్రమాద బాధిత కుటుంబాలకు అవసరమైన సహాయం అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతున్నట్లు సమాచారం.

# హాఫీజ్‌పేట్ స్టేషన్ సిద్ధం

- ఆధునిక సౌకర్యాలతో పునరాభివృద్ధి
- త్వరలో ప్రారంభానికి సన్నాహాలు

దాదాపు అన్ని పనులు పూర్తి - కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి

**హైదరాబాద్ - సూర్య వాస్తవం**

హైదరాబాద్ నగరంలోని హాఫీజ్‌పేట్ రైల్వే స్టేషన్ అత్యాధునిక సౌకర్యాలతో కొత్త రూపును సంతరించుకుంది. కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి వెల్లడించిన వివరాల ప్రకారం, ప్రయాణికులకు మెరుగైన వసతులు కల్పించే లక్ష్యంతో చేపట్టిన పునరాభివృద్ధి పనులు దాదాపు పూర్తయ్యాయి. త్వరలోనే ఈ స్టేషన్‌ను ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నారు. హాఫీజ్‌పేట్ రైల్వే స్టేషన్ పునరాభివృద్ధి పనులకు సుమారు ముప్పై ఒకటి కోట్ల రూపాయలు వెచ్చించినట్లు తెలిపారు. ప్రాజెక్టుకు సంబంధించిన పనుల్లో తొంభై తొమ్మిది శాతం పూర్తయ్యాయని పేర్కొన్నారు. మిగిలిన పనులను కూడా త్వరితగతిన పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రయాణికులకు అంతర్జాతీయ స్థాయి సౌకర్యాలు అందించాలనే లక్ష్యంతో స్టేషన్‌ను ఆధునికీకరించినట్లు కిషన్ రెడ్డి తెలిపారు. విశాలమైన వేచిచోట్లతో పాటు పరిశుభ్రమైన ప్రాంగణం, మెరుగైన కూర్చునే సదుపాయాలు, సులభ రాకపోకల కోసం ఆధునిక ఏర్పాట్లు చేపట్టినట్లు పేర్కొన్నారు. ప్రయాణికులకు మరింత సౌకర్యవంతమైన అనుభవం కల్పించేలా అన్ని చర్యలు తీసుకున్నామని చెప్పారు. స్టేషన్ అభివృద్ధి ద్వారా నగర రవాణా వ్యవస్థకు మరింత బలం చేకూరుతుందని అధికారులు భావిస్తున్నారు. రోజూ వేలాది మంది ప్రయాణికులు



వినియోగించే ఈ స్టేషన్ ఆధునిక రూపంలో అందుబాటులోకి రావడం వల్ల ప్రయాణ సౌకర్యాలు మెరుగుపడనున్నాయి. నగర అభివృద్ధికి అనుగుణంగా రైల్వే మౌలిక సదుపాయాలను బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు. హాఫీజ్‌పేట్ పరిసర ప్రాంతాల్లో వేగంగా పెరుగుతున్న జనాభా, రాకపోకలను దృష్టిలో ఉంచుకుని ఈ పునరాభివృద్ధి చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా స్టేషన్ సామర్థ్యాన్ని పెంచేలా ప్రణాళికలు రూపొందించినట్లు పేర్కొన్నారు. ప్రయాణికుల భద్రత, సౌకర్యాలకు ప్రాధాన్యం ఇచ్చామని తెలిపారు. త్వరలో ప్రారంభం కానున్న హాఫీజ్‌పేట్ రైల్వే స్టేషన్ నగర ప్రజలకు మరింత ఉపయోగకరంగా మారనుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఆధునిక సదుపాయాలతో సిద్ధమైన ఈ స్టేషన్ హైదరాబాద్ రైల్వే మౌలిక వసతుల అభివృద్ధిలో మరో ముఖ్యమైన అడుగుగా నిలవనుంది.

## త్యాగానికి, సహనానికి ప్రతీకగా బక్రీద్

**--మదనపల్లి నియోజకవర్గ ప్రజలకుఈద్ ముబారక్ శుభాకాంక్షలు**

**-- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎస్. రెడ్డి సాహెబ్**



**మదనపల్లి-సూర్య వాస్తవం :** త్యాగం, సహనం, ఐకమత్యాన్ని కి ప్రతీకగా బక్రీద్ నిలుస్తోందని మదనపల్లె నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎస్ రెడ్డి సాహెబ్ అన్నారు. గురువారం బక్రీద్ పండుగ సందర్భంగా స్థానిక ఈద్గా లో ముస్లిం మైనార్టీ సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైవ ప్రవక్త ఇబ్రహీం ఖలీలుల్లా స్ఫూర్తితో ప్రజలు సత్యం, న్యాయం, ధర్మం, త్యాగం, సహనం, పరోపకారం, బాధ్యతాభావం అలవరచుకోవాలని ఆయన కోరారు. దేవుడి దయతో ప్రజలందరూ ఆరోగ్యాలు, సుఖ శాంతులుతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు. ప్రజలందరికీ అల్లా ఆశీస్సులు ఎల్లప్పు డూ ఉండాలని ఆయన ఆకాంక్షించారు. బక్రీద్ పండుగను భక్తి శ్రద్ధలతో, శాంతియుత వాతావరణంలో జరుపు కోవడం ఆనందంగా, సంతోషంగా అన్నారు. మత సామరస్యం వెల్లివిరి యాలన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు పిల్లలు,యువకులు,వృద్ధులు ఈద్గా ప్రదేశములో ఒకరికొకరు ఆలింగనం చేసుకొని బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈద్గా ప్రదేశములో శాంతియుత వాతావరణము ఉండేలా సహకరించిన సిబ్బందికి మతగురువులు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

## శిరిడి సాయిబాబాకి విశేష పూజలు

**- ప్రత్యేక అలంకరణలో సాయినాధుడు**



**పులివెందుల అర్బన్ -సూర్య వాస్తవం :** పులివెందుల పట్టణంలోని పార్నపల్లి రోడ్డు సమీపంలో మొట్టమొదటిగా కొలువైన శ్రీ శిరిడి సాయిబాబా ఆలయంలో గురు వారం షిరిడి సాయిబాబా ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు. ఉదయాస్తమాన స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు మురళి స్వామి ఆధ్వర్యంలో సాయినాధునికి ఉదయం కాగడ హారతి, పంచామృతాభిషేకం, సహస్రనామార్చన, అష్టోత్తర శతనామావళి, తదితర పూజా కార్యక్రమాల అనంతరం స్వామి వారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు . మధ్యాహ్నం 12 గంటలకు మధ్యాహ్నం హారతి సాయంకాలం 6 గంటలకు సంధ్య హారతి రాత్రి 9 గంటలకు శేజ హారతులు స్వామివారికి అర్పించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య మాట్లాడుతూ ప్రతి గురువారం ఆలయంలో భక్తుల సహాయ సహకారాలతో అన్నదాన కార్యక్రమాలు విశేషంగా నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా ప్రతి గురువారం పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారికి మొక్కులు చెల్లించుకోవడం జరుగుతోందని తెలియజేశారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు

## సాకం మల్లమ్మకు శ్రద్ధాంజలి ఘటించిన తులసి రెడ్డి



**వేంపల్లె -సూర్య వాస్తవం :** వేంపల్లి మండలం ముసల్‌రెడ్డి గారి పల్లెకు చెందిన సాకం మల్లమ్మ అనా రోగ్యంతో బుధవారం స్వర్గస్తురాల య్యారు.ఈ విషయం తెలిసిన రాజ్యసభ మాజీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమర్నాథరెడ్డి,ఉత్తన్న, ఐచర్ రమణ గురువారం ముసలిరెడ్డిగారి పల్లె లో మల్లమ్మ భౌతిక కాయానికి శ్రద్ధాంజలి ఘటించారు. మల్లమ్మ పవిత్ర ఆత్మకు ప్రశాంతిని ప్రసాదించాలని పరమేశ్వరుని ప్రార్థించారు. మల్లమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## పేకాట శిబిరంపై పోలీసుల దాడి

**- ఎస్ఐ ఘన మద్దిలేటి**

**తొండూరు క్రైమ్ -సూర్య వాస్తవం :** తొండూరు మండల పరిధిలోని ఇనగలూరు గ్రామ సమీపంలో ముళ్లపొదల్లో పేకాట ఆడుతున్న ఐదుగురు జూదరులను గురు వారం సాయంత్రం అరెస్ట్ చేసినట్లు ఎస్సై ఘన మద్దిలేటి తెలిపారు. పోలీసులకు అందిన పక్కా సమాచారంతో ఎస్సై ఆధ్వర్యంలో సిబ్బంది ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న ఐదుగురిని అదుపులోకి తీసుకు న్నారు. వారి వద్ద నుంచి రూ,4200 నగదు,పేకాట ముక్కలను స్వాధీనం చేసుకు న్నట్లు ఎస్ఐ వెల్లడించారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నా మన్నారు. గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్సై ఘన మద్దిలేటి హెచ్చరించారు. ప్రజలు ఇలాంటి విషయాలపై సమాచారం ఉంటే వెంటనే 9121100617 పోలీసులకు తెలియజేయాలని కోరారు.

# శిథిలావస్థలో సచివాలయం

- ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని సిబ్బంది విధులు!
- నిధుల కొరతతో నిలిచిపోయిన నూతన భవన నిర్మాణం



**ఉరవకొండ - సూర్య వాస్తవం :**

విడపనకల్ మండలంలోని అంచనహాలు గ్రామ సచివాలయ భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరింది. ఎప్పుడు ఏ గోడ కూలుతుందో, పైకప్పు ఎప్పుడు విరిగిపడుతుందో తెలియని ప్రమాదకర పరిస్థితిలో సిబ్బంది తమ ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని విధులు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం గ్రామంలోని పాత పంచాయతీ కార్యాలయంలోనే ఈ గ్రామ సచివాలయాన్ని కొన సాగిస్తున్నారు. భవనాన్ని కుంగదీస్తున్న రావి చెట్టు వేర్లు! ప్రస్తుతం సచివాలయం నడుస్తున్న భవనంలో కేవలం రెండు గదులు మాత్రమే ఉన్నాయి. మిద్దెపై పెరిగిన ఒక రావి చెట్టు వేర్లు ఆ రెండు గదుల గోడల మధ్య నుంచి ఏకంగా పునాది వరకు దిగాయి. ఈ వేర్ల ఒత్తిడికి గోడలు పూర్తిగా చీలికలు ఇచ్చాయి. భవనం మొత్తం ఎప్పుడు కూలిపోతుందో తెలియని స్థితిలో ఉంది. ?వర్షాకాలం వస్తే అంతే సంగతులు. మరో కొన్ని రోజుల్లో వర్షాకాలం ప్రారంభం కానుండటంతో ఇక్కడి సిబ్బందిలో వణుకు మొదలైంది. ఇప్పటికే శిథిలమైన గోడలు వర్షాలకు మరింత తడిసి నెమ్ము పడితే భవనం కుప్పకూలే ప్రమాదం పొంచి ఉంది. దాదాపు 10 మంది సిబ్బంది నిత్యం ఇదే భవనంలో ప్రాణాలకు తెగించి ప్రజలకు సేవలు అందిస్తున్నారు. సచివాలయానికి వచ్చే సామాన్య ప్రజలు సైతం లోపలికి రావాలంటేనే భయాందోళనకు గురవు తున్నారు.

అర్ధాంతరంగా నిలిచిన నూతన భవన నిర్మాణం, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారంగా గ్రామంలో నూతన సచివాలయ భవన నిర్మాణాన్ని ప్రారంభిం చినప్పటికీ, నిధుల కొరత కారణంగా అది కాస్తా అర్ధాంతరంగా నిలిచిపోయింది. ప్రస్తుతం మరికొన్ని నిధులు కేటాయించి, ఖర్చు చేస్తే నూతన భవన నిర్మాణం పూర్తవుతుందని స్థానిక ప్రజలు చెబుతున్నారు. ప్రమాదం జరిగి ప్రాణనష్టం సంభవించక ముందే ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి, తక్షణమే నిధులు విడుదల చేసి నూతన సచివాలయ భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలని అంచనహాలు గ్రామ ప్రజలు, సిబ్బంది ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారు.

# మీదిపెంట్లలో దెబ్బతిన్న అరటి తోట

**- క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఎంపి వైస్ అవినాష్ రెడ్డి**



**వేముల- సూర్య వాస్తవం:** వేముల మండలంలోని స్థానిక మీధిపెంట్ల గ్రామం నందు తాజాగా మంగళవారం రాత్రి సంభవించిన ప్రకృతి విపత్తులో ఈదురుగాలులు, వర్షాలకు భారీగా అరటి చెట్లు విరిగిపడిన వాతావరణ కేంద్రం వల్ల గాలి వేగం రికార్డులు పరిశీలిస్తే సాంకేతిక డొల్లతనం మళ్ళీ బయటపడింది. వేముల వాతావరణ కేంద్రంలో గాలి వేగం వెదర్ స్టేషన్లో రికార్డ్ నాట్ అప్లికేబుల్ అని తేలింది. నల్లచెరువు పల్లెలో గంటకు 9.2 గా నమోదయింది. తోటలో కళ్ళముందే నేలమట్టమైనా ఇలాంటి సాంకేతిక లోపాల వల్ల వాతావరణ రికార్డులలో గాలి వేగం తక్కువగా నమోదు కావడం లేదా అసలు నమోదు కాకపోవడం వల్ల ఈసారి కూడా రైతులకు బీమా సొమ్ము అందకుండా పోయే ప్రమాదం ఉన్నందున ఆందోళన వ్యక్తం అవుతుంది.

**అన్నదాతల కన్నీళ్లు :** ఈ సందర్భంగా ఎంపి అవినాష్ రెడ్డి మాట్లాడుతూ నీళ్ల సమస్య గిట్టుబాటు ధర లేమినంటీ ఎన్నో సవాళ్లను అధిగమించి కష్టపడి పంట పండిస్తే ప్రకృతి కన్నెర్ర చేసి రైతుల నోటి ముద్దను లాగేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత మార్కెట్ ధరల ప్రకారం టన్ను అరటిరూ 25000 పలుకుతుందని, ఎకరాకు సగటున 20 నుంచి 30 టన్నుల దిగుబడి వచ్చే తరుణంలో తోటలు ధ్వంసం అయ్యాయని పేర్కొన్నారు. దీనివల్ల ప్రతి రైతుకు ఎకరాకు రూ 5 లక్షల నుంచి రూ 6లక్షల వరకు భారీ నష్టం వాటిల్లిందని దాదాపు 115 హెక్టార్లు ఎకరాల్లో పంట దెబ్బతిని రైతాంగం కోలుకోలేని స్థితికి చేరుకుందని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులకు వెంటనే ఇన్పుట్ సబ్సిడీ అందించాలని, నష్టాన్ని అంచనా వేసి పరిహారం చెల్లించాలని ఎంపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.115 హెక్టార్లు అరటిపంట నష్టం సంభవించినట్లు ఉద్యాన శాఖ అధికారి రాఘవేంద్ర రెడ్డి తెలిపారు క్షేత్రస్థాయిలో పంట నష్టాన్ని అంచనా వేస్తున్నానని పూర్తి చేసి నివేదికను ఉన్నతాధికారులకు పంపనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నాగెళ్ళ సాంబశివరెడ్డి, జడ్పీటీసీ కోకటం వెంకట బయపు రెడ్డి, మాజీ పిసిబి డైరెక్టర్ మరకా శివకృష్ణారెడ్డి,ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ,రైతులు, వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## విద్యార్థి సమస్యలపై ఏఐఎస్ఎఫ్, రాష్ట్ర అధ్యక్షులు వల్లరాజు మండిపాటు



**ఉరవకొండ -సూర్య వాస్తవం :** అనంతపురంలోని నీలం రాజశేఖర్ రెడ్డి భవన్‌లో కూటమి ప్రభుత్వ విద్యా వ్యతిరేక విధానాలపై ఆలిండియా స్టూడెంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో గోడపత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా ,ఏ ఐ ఎస్ ఫ్, రాష్ట్ర అధ్యక్షులు వల్లరాజు ప్రభుత్వ తీరుపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ?జీవో నెంబర్ 77 రద్దు అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో జీవో నెంబర్ 77ను రద్దు చేస్తామని ఇచ్చిన హామీని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విస్మరించారని, ఈ జీవో పీజీ విద్యార్థులకు శాపంగా మారిందని వల్లరాజు మండిపడ్డారు. ప్రభుత్వ పాఠశాలలు శిథిలావస్థకు చేరి విద్యార్థుల ప్రాణాలకు ముప్పు పొంచి ఉన్నా మరమ్మతు నిధులు కేటాయించడం లేదని, ప్రభుత్వం ప్రైవేట్, కార్పొరేట్ సంస్థలను ప్రోత్సహిస్తోందని విమర్శించారు. వైద్య విద్య ప్రైవేటీకరణను అడ్డుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే 'నీట్' పరీక్ష లీకేజీపై మంత్రి స్పందించకపోవడం దారుణమన్నారు. మౌలిక వసతులు, అర్హులైన అధ్యాపకులు లేక హైస్కూల్ ప్లస్ పాఠశాలలు కుదేలయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ?ప్రభుత్వ విద్యారంగ సమస్యలపై భవిష్యత్తు పోరాట కార్యాచరణను రూపొందించేందుకు జూలై 1 నుంచి 4 వరకు కర్నూలులో నిర్వహించబోయే ఏ ఐ ఎస్ ఫ్ రాష్ట్రస్థాయి శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ ఎస్ ఫ్ నాయకులు తగ్గుపర్తి చందు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు హనుమంతు రాయుడు, కుల్లాయి స్వామి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## స్వర్గీయ ఎన్.టి.ఆర్‌కి ఘన నివాళి

**బ్రహ్మంగారిమఠం -సూర్య వాస్తవం :** స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు 103వ జయంతి సందర్భంగా బ్రహ్మంగారి మఠం మండలం టిడిపి కార్యాలయంలో టిడిపి నేతలు కార్యకర్తలు భారీ కేక్ కట్ చేసి ఎన్టీఆర్‌కి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మహానాడు డే -2 కార్యక్రమంలో పాల్గొని వర్చువల్‌లో చంద్రబాబు ప్రసంగాన్ని తిలకించారు. ఈ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఎన్టీఆర్ కి భారతరత్న ఇవ్వాలి అంటూ సీనియర్ నాయకులు మరియు కార్యకర్తల సమక్షంలో ఉద్ఘాటించారు. ఎన్టీఆర్ ఆశయాలను స్మరించుకుంటూ పార్టీ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నాయకులకు పిలుపునిచ్చారు ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన మహానేత ఎన్టీఆర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చిలేకాంపల్లి వీరనారాయణరెడ్డి టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు కానాల మల్లికార్జున్రెడ్డి సొసైటీ చైర్మన్ వెల్లటూరి సాంబశివరెడ్డి సీనియర్ టిడిపి నాయకులు ముడమాల పోలిరెడ్డి ఎస్ ఆర్ శ్రీనివాసరెడ్డి మాజీ సొసైటీ చైర్మన్ చిలేఖాంపల్లి నాగేశ్వర్ రెడ్డి మేకల సుధాకర్, ఆవుల దస్తగిరి నాయుడు, రెడ్ల దిన్నె నాగ ఖాదరయ్య,చిలమల నాగయ్య మాజీ సింగిల్ విండో డైరెక్టర్ చిలమల నారాయణ మాజీ మండల అధ్యక్షులు మాలేపాటి సుబ్బారావు రామ సుబ్బారెడ్డి మండల ఉపాధ్యక్షుడు శీలం నరసింహ గౌడ్ పురుషోత్తం రెడ్డి జయరాం నాయుడు తదితరులు పాల్గొన్నారు.



# స్వర్గీయ ఎన్టీఆర్ తెలుగు భాషోద్ధారకుడు

# చంద్రబాబు తెలుగు భాష విధ్వంసకుడు

**- డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి**



**వేంపల్లె - సూర్య వాస్తవం :** స్వర్గీయ ఎన్టీఆర్ తెలుగు భాషోద్ధారకుడని, తెలుగుజాతి ఆత్మగౌరవానికి ప్రతీక అని,అందుకోసమే ఆయన రాజకీయ పార్టీని స్థాపించాడని,ఆ పార్టీకి తెలుగుదేశం అని పేరు పెట్టాడని రాజ్యసభ మాజీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి అన్నారు. గురువారం వేంపల్లి లో స్వర్గీయ ఎన్టీఆర్ 103వ వర్ధంతిని తులసి రెడ్డి దంపతులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ ఎన్టీఆర్ కారణ జన్ముడు, యుగపురుషుడు అని కీర్తించారు. తెలుగు భాష గొప్పతనాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పాలని, తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని కాపాడాలని సినిమా రంగాన్ని వదులుకొని రాజకీయాలలో ప్రవేశించి తెలుగుదేశం రాజకీయ పార్టీని స్థాపించాడన్నారు. ఆయన జీవితాంతం తెలుగు భాష కోసం,తెలుగు జాతి కోసం కృషి చేశారన్నారు. కానీ ప్రస్తుతం చంద్రబాబు నేతృత్వంలో తెలుగుదేశం పార్టీలో ఆ స్ఫూర్తి ఏమాత్రం లేదని తులసి రెడ్డి ధ్వజమెత్తారు. పాఠశాల విద్యలో తెలుగు మాధ్యమాన్ని రద్దు చేస్తూ గత వైకాపా ప్రభుత్వం జీవో 85 జారీ చేయడం ఒక చారిత్రిక తప్పిదం. ప్రస్తుతం చంద్రబాబు ప్రభుత్వం అదే విధానాన్ని కొనసాగించడం మరింత చారిత్రిక తప్పిదం.2026 పదవ తరగతి పరీక్షల్లో తొలి భాషా ప్రభుత్వ రాష్ట్రంగా ఏర్పడిన ఆంధ్ర ప్రదేశ్ లో, తెలుగుదేశం పాలనలో 95 శాతం మంది విద్యార్థులు ఆంగ్ల మాధ్యమంలో పరీక్షలు రాశారు.మిగతా ఐదు శాతం మంది ఉర్దూ, సంస్కృతం, కన్నడ,తమిళ్,ఒరియా,తెలుగు మాధ్యమాల్లో పరీక్షలు రాశారు. దీనిని బట్టి తెలుగుదేశం పాలనలో ఆంధ్రప్రదేశ్లో తెలుగు భాష దుస్థితి ఏమిటో స్పష్టంగా అర్థం అవుతుంది . దీనికోసమేనా ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించింది అని తులసి రెడ్డి చంద్రబాబును సూటిగా ప్రశ్నించారు. ఇప్పటికైనా చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వానికి తెలుగు భాష పట్ల,తెలుగు జాతి పట్ల,ఎన్టీఆర్ పట్ల ఏమాత్రం ప్రేమ, గౌరవం ఉన్నా వెంటనే జగన్ ప్రభుత్వం జారీ చేసిన జీవో 85ను రద్దు చేయాలని,పాఠశాల విద్యలో, కనీసం ప్రాథమిక విద్యలో అటు ప్రభుత్వ పాఠశాలల్లో,ఇటు ప్రైవేట్ పాఠశాలల్లో తెలుగు మాధ్యమాన్ని తప్పనిసరి చేయాలని తులసి రెడ్డి కూటమి ప్రభుత్వాన్ని కి విజ్ఞప్తి చేశారు. తెలుగు గంగ, గాలేరు నగరి,హంద్రీనీవా ప్రాజెక్టులు స్వర్గీయ ఎన్టీఆర్ మానస పుత్రికలు.నాలుగు దశాబ్దాలు అయినా అవి ఇంకా పూర్తి కాకపోవడం శోచనీయం. ఇందులో సింహభాగం కాంగ్రెస్ పాలనలో పూర్తి చేయడం జరిగింది . మిగిలిపోయిన పనులను త్వరగా పూర్తిచేసి ఎన్టీఆర్ కన్న కలను నిజం చేయాలని తులసిరెడ్డి కోరారు.

2029 సార్వత్రిక అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ పరంగా 33 శాతం స్థానాలు మహిళలకు కేటాయిస్తామని తెలుగుదేశం పార్టీ మహానాడులో తీర్మానించడం హర్షనీయం. గాలికి పోయే పేలపిండి కృష్ణార్పణం అన్నట్లు ఉంది తెలుగుదేశం పార్టీ వాలకం అనే తులసి రెడ్డి ఎద్దేవా చేశారు.మహిళా రిజర్వేషన్ చట్టం ఎలాగూ వస్తుంది అన్న ఉద్దేశంతో ఈ తీర్మానం పెట్టినట్లు ఉందని తులసి రెడ్డి అన్నారు. మహిళా సాధికారిత పట్ల తెలుగుదేశం పార్టీకి శతశుద్ధి ఉంటే ఆడబిడ్డ నిధి కింద 19-59 సంవత్సరాల మధ్య వయసు ఉన్న ప్రతి ఆడబిడ్డకు నెలకు రు 1500 రూపాయలు ఆర్థిక సహాయం చేస్తామని సూపర్ సిక్స్ హామీలలో చెప్పడం జరిగింది. కానీ ఇప్పటివరకు అమలు కాలేదు.జూన్ 1వ తేదీ నుంచి ఈ పథకాన్ని అమలు చేయాలని తులసి రెడ్డి డిమాండ్ చేశారు. ఒక్కొక్క డాక్రా సంఘానికి 10 లక్షల రూపాయల వరకు వడ్డీ లేని రుణాలు అమలు చేస్తామని తెలుగుదేశం పార్టీ హామీ ఇవ్వడం జరిగింది. కానీ గత రెండు సంవత్సరాలుగా ఇది అమలు కావడం లేదు.పెండింగ్ వడ్డీ బకాయిలను చెల్లించి ఈ పథకాన్ని వెంటనే అమలు చేయాలి. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల కోసం బంగారు తల్లి పథకాన్ని, అమ్మ హస్తం పథకాన్ని అమలు చేయడం జరిగింది . తర్వాత వచ్చిన టిడిపి, వైకాపా, కూటమి ప్రభుత్వాలు ఈ పథకాలను రద్దు చేయడం జరిగింది. మహిళా సాధికారత పట్ల తెలుగుదేశం పార్టీకి చిత్తశుద్ధి ఉంటే పై పథకాలను వెంటనే అమలు చేయాలని తులసి రెడ్డి కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్ష పదవి లేదా ముఖ్యమంత్రి పదవిలో ఒకదానిని కుటుంబేతర మహిళలకు కేటాయించాలని తులసి రెడ్డి సవాల్ చేశారు. స్వర్గీయ ఎన్టీఆర్ జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శం, అనుసరణీయం, స్ఫూర్తిదాయకం, మార్గదర్శకం అని తులసిరెడ్డి కొనియాడారు.

**బక్రీద్ శుభాకాంక్షలు.**

బక్రీద్ పండుగ త్యాగానికి ప్రతీక. దైవం పట్ల మానవునికి ఉన్న భక్తికి, విశ్వాసానికి సంకేతం. బక్రీద్ పండుగ సందర్భంగా తులసి రెడ్డి అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ జెండా ఎగుర వేయాలి

**- బూత్ స్థాయి కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలి**

**- ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి : పుత్తా నరసింహారెడ్డి**



**చెన్నూరు-సూర్య వాస్తవం:** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి పంచాయతీలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగురవేయాలని, పార్టీ శ్రేణులు సమిష్టిగా కృషి చేయాలని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి పిలుపునిచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, బూత్ స్థాయి కార్యకర్తలు అప్రమత్తంగా ఉండి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆయన సూచించారు. చెన్నూరులోని గోసుల



కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన వర్చువల్ మహానాడు రెండవ రోజు కార్యక్రమం రాజకీయ ఉత్సాహంతో సాగింది. ఈ సందర్భంగా మాట్లాడిన పుత్తా నరసింహారెడ్డి, స్థానిక సంస్థల ఎన్నికలు పార్టీకి ఎంతో కీలకమని పేర్కొన్నారు. గ్రామపంచాయతీ నుంచి మండల, జిల్లా స్థాయివరకు పార్టీ అభ్యర్థుల విజయానికి ప్రతి కార్యకర్త కట్టుబడి పనిచేయాలని ఆయన కోరారు. రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గ్రామస్థాయిలో ప్రజలకు వివరించి, పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను ఇంటింటికీ తీసుకెళ్లాలని సూచించారు. అనంతరం టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి, కమలాపురం నియోజకవర్గ పరిశీలకురాలు హిమబిందు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు మంత్రి నారా లోకేష్ రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కష్టపడుతున్నారని అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేస్తోందని పేర్కొన్నారు. గ్రామస్థాయిలో ప్రభుత్వం చేపడుతున్న పథకాలను ప్రజలకు వివరించే బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు.వర్చువల్ మహానాడులో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొని పార్టీ భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. కార్యక్రమం పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ కల్లూరు విజయభాస్కర్ రెడ్డి, తాడిగొట్ల వెంకట సుబ్బారెడ్డి, ఇంది రెడ్డి శివారెడ్డి, ఆకుల ప్రసాద్ బాబు, ముండ్ల శ్రీనివాసులరెడ్డి, కార్తీక్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, ఆకుల చలపతి, కుంచం రామకృష్ణారెడ్డి, ఆవుల పవన్ రెడ్డి, మణికంత, వేల్పుల సుబ్రహ్మణ్యం, సుదర్శన్ రెడ్డి, నక్క గురప్ప, రాంప్రసాద్, నరసింహ ఆచారి తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# బ్రహ్మంగారిమఠం మండల చరిత్రలో ఇది ఓ సువర్ణ అక్షరం లిఖించుకునే రోజు

**- మండలంలో మొట్ట మొదటిసారి నిరుద్యోగులకు పెద్ద ఎత్తున ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించిన ప్రిన్సిపాల్ ముండ్లపాటి చంద్రశేఖర్**

**- ఉద్యోగ జాబ్ మేళా ద్వారా 109 గాను 89 మంది ఎంపిక**



**బ్రహ్మంగారిమఠం - సూర్య వాస్తవం :** బ్రహ్మంగారిమఠంలోని స్థానిక శ్రీ వీరబ్రహ్మేంద్ర జూనియర్ కళాశాల నందు సోమవారం నాడు నిర్వహించిన మెగా జాబ్ మేళా ద్వారా ఎంపికైన అభ్యర్థులకు నేటి నుండి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ముండ్లపాటి చంద్రశేఖర్ తెలిపారు గురువారం నాడు ఎంపికైన ఉద్యోగులకు బ్రహ్మంగారిమఠం నుండి ఉచిత బస్సులు ఏర్పాటు చేసి పూజా కార్యక్రమాలు నిర్వహించి లాంఛనంగా ప్రారంభించారు సందర్భంగా వారు మాట్లాడుతూ మా శ్రీ వీరబ్రహ్మేంద్ర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మా కళాశాల కరస్పాండెంట్ మాజీ మంత్రివర్యులు డాక్టర్ డి ఎల్ రవీంద్ర రెడ్డి మేనేజింగ్ డైరెక్టర్ ఎస్ కే వల్లి ఈ కళాశాల సభ్యులు ఎస్ ఆర్ శ్రీనివాసుల రెడ్డి సహాయ సహకారాలతో కడపలోని ప్రముఖ కంపెనీ ఆయన ఛానల్ పే వారిని సంప్రదించి మా కళాశాలలో జాబ్ మేళా నిర్వహించి మండల వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందని నేటి నుండి వారికి ఉద్యోగం లో నియామక పత్రాలను అందించి నియమిస్తున్నామని అందుకుగాను ఇక్కడి ప్రాంతం వారికి ప్రతిరోజు ఉచిత బస్సు సౌకర్యం ఉచిత భోజన సౌకర్యం వైద్య సౌకర్యం కల్పించి ఆకర్షణీయమైన జీతభత్యాలతో ఉద్యోగం కల్పించడం జరుగుతుందని వారు చేశారు ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు చంద్ర కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# బాలిక అదృశ్యం.. కేసు నమోదు

**చెన్నూరు-సూర్య వాస్తవం :** వేంపల్లి పట్టణం - మండలం గాజులపేట కాలనీకి చెందిన పాలా నాగార్జున, రమాదేవి దంపతుల కుమార్తె పాలా వైష్ణవి (16) అదృశ్యమైన ఘటన చోటుచేసుకుంది. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం, వైష్ణవి చెన్నూరు మండలం రుద్రభారతి పేటలోని తన బంధువుల ఇంటికి వచ్చి ఉంటోంది. ఈ క్రమంలో ఈ నెల 25వ తేదీ మధ్యాహ్నం 2 గంటల సమయంలో ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఆమె తిరిగి రాలేదని తెలిపారు.కుమార్తె కోసం బంధువులు, కుటుంబ సభ్యులు పలుచోట్ల వెతికినా ఆచూకీ లభించకపోవడంతో ఆమె తల్లి రమాదేవి చెన్నూరు పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. బాలిక ఆచూకీ తెలిసిన వారు సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని పోలీసులు కోరారు.

# ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన వై విశ్వేశ్వరరెడ్డి



**ఉరవకొండ - సూర్య వాస్తవం :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి ముస్లిం సోదరులకు బక్రీద్ పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముస్లిం సోదరులంతా ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో విలసిల్లాలని ఆకాంక్షించారు. మత సామరస్యానికి, సోదరభావానికి ప్రతీకలైన ఇటువంటి పండగలు ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆయన కోరుకున్నారు. వైఎస్ఆర్ కుటుంబానికి, జగన్ మోహన్ రెడ్డికి మైనారిటీల పట్ల ఎల్లప్పుడూ ప్రత్యేక గౌరవం, ఆదరణ ఉంటాయని ఈ సందర్భంగా గుర్తుచేశారు.వైస్సార్సీపీ జిల్లా అధికార ప్రతినిధి సిపి వీరన్న ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేసారు.

# బక్రీదు శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ అవినాష్ రెడ్డి

**పులివెందుల - సూర్య వాస్తవం :** హజ్రత్ ఇబ్రహీం త్యాగానికి ప్రత్యేకగా నిర్వహించుకునే బక్రీద్ పర్వదిన సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు జిల్లా ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. గురువారం బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. స్వార్థం అసూయ రాగ ద్వేషాలను విడిచిపెట్టి మానవుల్లో త్యాగాన్ని వ్యాపింప చేయడమే బక్రీద్ పండుగ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. త్యాగబుద్ధిని నిజమైన భక్తి ప్రపత్తులు కలిగి ఉన్నవారే దైవ కృపకు పాత్రులు అవుతారు అనే సూక్తిని బక్రీద్ మనకు తెలియజేస్తోందని నేటి ఆధునిక కాలంలో సాటి మనిషిని ప్రేమించే వారే నిజమైన దైవ భక్తులుగా పరిగణించబడతారని, హజ్రత్ ఇబ్రహీం స్ఫూర్తిగా అందరూ సాటివారిని ఆదరిస్తూ సహృదయంతో ముందుకు సాగాలని అల్లా ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆయన ఆకాంక్షించారు.



# ఘనంగా బక్రీద్ వేడుకలు

## - సామూహిక ప్రార్థనలు చేసిన ముస్లిం సోదరులు



**కుప్పం -సూర్య వాస్తవం :** కుప్పం నియోజకవర్గంలో గురువారం ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు.అత్తరు పూసిన దుస్తులు ధరించి ఉదయమే మసీదు కు వెళ్లి ముస్లిం సోదరులందరూ కలసి ," అల్లాహు అక్బర్ అల్లహు అక్బర్, లా ఇలాహా ఇల్లల్లాహు అల్లాహు అక్బర్,అల్లాహు అక్బర్ వలిల్లా ఇల్హం" అంటూ తక్బీర్ పఠిస్తూ ఈద్గాకు చేరుకున్నారు. అనంతరం రెండు రకాత్ ల "ఈదుల్ అదాహ్ " వాజిబ్ నమాజ్ చదివారు. ఈ సందర్భంగా ఈద్గా వద్ద ఇమామ్ బక్రీద్ పండుగ ప్రాశస్త్యం గురించి తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రపంచ మానవాళికి శుభం కలగాలని (దువా) ప్రార్థించారు.అనంతరం ఒకరికొకరు ఈద్ అల్ అదాహ్ ముబారక్ శుభాకాంక్షలు చెప్పుకున్నారు. ఈ పండుగలో అత్యంత ప్రాసస్థ్యం కలిగిన ఖుర్బానీని పేదలకు పంచి పెట్టారు. కుప్పం నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ఈ పండుగను నిర్వహించారు. కాగా బక్రీద్ పండుగను పురస్కరిం చుకుని కుప్పం నియోజకవర్గ పార్టీ సీనియర్ నేతలతో కలిసి ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ స్థానిక లక్ష్మీ పురం వద్ద ఉన్న ఈద్గా కు చేరుకున్నారు.ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు ఏపిఎస్ ఆర్టీసీ వైఎస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, పిఎంకె ఉడా అధ్యక్షుడు డాక్టర్ బిఆర్ సురేష్ బాబు, టీడీపీ మున్సిపాలిటీ అధ్యక్షుడు కాణిపాకం వెంకటేష్, నేతలు సత్యేంద్ర శేఖర్, రాజ్కుమార్, గోపీనాథ్, నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షుడు, కౌన్సిలర్ లు జాకీర్,జిమ్ దాము,కుప్పం షాదీ మహల్ చైర్మన్ సర్దార్ బాషా క్లస్టర్ ఇంచార్జ్ కణ్ణన్, మైనార్టీ నేతలు,ముజీబ్ ఇమ్రాన్,గని,జాలూ, నవాజ్, తదితరులు ముస్లిం సోదరులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తరపున శుభాకాంక్షలు తెలియజేశారు.

**పులివెందులలో..**



బక్రీద్ (ఈద్-ఉల్-అధా) అనేది కేవలం త్యాగానికి మాత్రమే కాకుండా అపారమైన స్నేహ భావానికి, సోదరత్వానికి ప్రతీక. ముస్లింలు ఎంతో పవిత్రంగా జరుపుకునే ఈ పండుగ సమాజంలో మానవతా విలువలు, శాంతి, సామరస్యాలు వెల్లివిరిసేలా చేస్తుందని ,కడప పార్లమెంట్ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి అక్కులుగారి విజయ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. గురువారంబక్రీద్ పండుగ సందర్భంగా క్లస్టర్ 4 హైబ్రిడ్ విధానంలో ఏర్పాటు చేసిన పులివెందుల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ముస్లిం సోదరులు ఉర్దూ అకాడమీ డైరెక్టర్ షేక్ మహబూబ్ భాషా కి కడప పార్లమెంట్ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి అక్కులుగారి విజయ్ కుమార్ రెడ్డి ఒకరినొకరు ఆలింగనం (కౌగిలించుకుని) చేసుకుని బక్రీద్"ఈద్ ముబారక్" అని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

**సింహాద్రిపురంలో...**



భక్తిశ్రద్ధలతో బక్రీద్ వేడుకలు సింహాద్రిపురం గ్రామం,పలు గ్రామాల్లో ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను భక్తి శ్రద్ధలతో, ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. గురువారం బక్రీద్ పండుగ సందర్భంగా ఉదయం నుంచే ముస్లింలు నూతన వస్త్రాలు ధరించి కుటుంబ సభ్యులతో కలిసి ఈద్గాహ్‌లకు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ప్రార్థనల అనంతరం సంప్రదాయం ప్రకారం మేకలు, గొర్రెలను ఖుర్బానీ చేసి వాటి మాంసాన్ని బీదలకు, బంధువులకు, స్నేహితులకు పంచిపెట్టారు. హిందూ, ముస్లింలు కలిసి పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ సోదరభావాన్ని చాటుకున్నారు. మండలంలోని పలు గ్రామాల్లో ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను భక్తి శ్రద్ధలతో, ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, త్యాగస్ఫూర్తిని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు

**యాడికిలో...**

మండల పరిధిలో బక్రీద్ పండుగ వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా జరిగాయి. పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు ఉదయాన్నే లేచి, సాంప్రదాయబద్ధంగా తలస్నానాలు ఆచరించి, నూతన వస్త్రాలు ధరించి స్థానిక ఈద్గా మైదానానికి చేరుకున్నారు. అక్కడ ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థనల్లో అందరూ ఒకేచోట చేరి,



క్రమశిక్షణతో అల్లాను భక్తితో ప్రార్థించారు. ఈ పండుగ సమాజంలో శాంతి, సోదరభావం,త్యాగనిరతిని చాటిచెప్పేలా సాగింది. ప్రార్థనల అనంతరం ఒకరికొకరు ఆలింగనం చేసుకుంటూ "ఈద్ ముబారక్" అంటూ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

**పులివెందులలో ఈద్గా వద్ద ...**

పులివెందుల పట్టణంలో ముస్లిం సోదరులు త్యాగానికి ప్రతీక అయిన బక్రీద్ (ఈద్-ఉల్-




అజ్హా) పండుగను గురువారం అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు.ఉదయం నుంచే ముస్లింలు నూతన వస్త్రాలు ధరించి,సుగంధ ద్రవ్యాలు అద్దుకుని పట్టణంలోని ఈద్గా మైదానానికి భారీగా చేరుకొని ఈద్గా వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థనలలో ముస్లింలు ఏకధాటిగా కూర్చుని అల్లాహ్‌ను స్మరిస్తూ నమాజ్ చేశారు.ఈ సందర్భంగా మత గురువులు (ఇమామ్) బక్రీద్ పండుగ విశిష్టతను,హజరత్ ఇబ్రహీం త్యాగాన్ని కొనియాడుతూ ప్రవచనాలు వినిపించారు.సమాజంలో ప్రతి ఒక్కరూ శాంతి, సౌభ్రాతృత్వాలతో మెలగాలని, పేదలకు సహాయం చేయడమే పండుగ యొక్క ముఖ్య ఉద్దేశమని పిలుపునిచ్చారు. ప్రపంచవ్యాప్తంగా శాంతి విలసిల్లాలని,వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలతో దేశం సుభిక్షంగా ఉండాలని ఈద్గా మైదానంలో ముస్లిం సోదరులు ప్రత్యేక దువా (ప్రార్థన) చేశారు. నమాజ్ అనంతరం ముస్లిం సోదరులు ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ ఈద్ ముబారక్ అంటూ పండుగ శుభాకాంక్షలు చెప్పుకున్నారు. కులమతాలకు అతీతంగా స్థానిక ప్రజాప్రతినిధులు,వివిధ పార్టీల నాయకులు,హిందూ బంధువులు ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేయడం ఇక్కడి మతసామరస్యానికి అద్దం పట్టింది.ప్రత్యేక ప్రార్థనల తర్వాత ?ఇంటికి చేరుకున్న ముస్లింలు సాంప్రదాయబద్ధంగా అల్లాహ్ పేరిట కుర్బానీ (జీవాల త్యాగం)ఇచ్చారు.ఆ మాంసాన్ని మూడు భాగాలుగా విభజించి ఒక భాగాన్ని పేదలకు,మరో భాగాన్ని బంధుమిత్రులకు పంపిణీ చేసి, మిగిలిన భాగాన్ని తమ కుటుంబం కోసం ఉంచుకుంటూ త్యాగ నిరతిని చాటుకున్నారు.పట్టణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ముందస్తు భద్రతా చర్యలు చేపట్టారు.

**మడకశిరలో ...**



పట్టణంలో బక్రీద్ పండుగ వేడుకలు ప్రశాంతంగా మరియు భక్తిశ్రద్ధలతో జరగడం శుభపరిణామం. ముస్లిం సోదరులు సాంప్రదాయ పద్ధతిలో మసీదులు,ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ముందస్తు ఏర్పాట్లు: పండుగను దృష్టిలో ఉంచుకుని అధికారులు ఒకరోజు ముందుగానే అన్ని సౌకర్యాలు కల్పించారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టారు. శాంతిభద్రతల నడుమ పండుగ వాతావరణం విజయవంతంగా ముగియడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**పాళ్యంలో...** పామిడి మండలం పాళ్యం గ్రామంలో బక్రీద్ పండుగని పురస్కరించుకొని



ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను పాళ్యం జామియా మస్జిద్ కమిటీ సభ్యులు మరియు హజ్రత్ హబీబుర్ రహ్మాన్ ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో, ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. గురువారం బక్రీద్‌పండుగ సందర్భంగా ఉదయం నుంచే ముస్లింలు నూతన వస్త్రాలు ధరించి కుటుంబ సభ్యులతో కలిసి ఈద్గాహ్‌లకు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, త్యాగస్ఫూర్తిని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో హజ్రత్ హబీబుర్ రహ్మాన్ బక్రీద్ పండుగ యట్నుక్క విశిష్ఠతను బయాన్ రూపంలో అద్భుతంగా వివరించారు.ప్రార్థనల అనంతరం సంప్రదాయం ప్రకారం మేకలు, గొర్రెలను ఖుర్బానీ చేసి వాటి మాంసాన్ని బీదలకు, బంధువులకు, స్నేహితులకు పంచిపెట్టారు.హిందూ, ముస్లింలు కలిసి పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ సోదరభావాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు దౌలా సాబ్, మహమ్మద్ సాబ్, శర్మస్ వలి సాబ్, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

**వేంపల్లెలో...** ముస్లింలు ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకునే పవిత్రమైన పండుగ నైనా



ఈదుల్-అధా (బక్రీద్) త్యాగానికి ప్రతీకనని మౌలానా అబుబకర్ పేర్కొన్నారు. బక్రీద్ పండుగను పురస్కరించుకొని గురువారం వేంపల్లెలోని ఉర్దూ ఘర్ షాదీ సమీపంలో ఉన్న ఈద్గా మైదానంలో, వైఎస్ మదీనాపురం సమీపంలోని ఈద్గాలో రెండు చోట్ల ముస్లిం మైనార్టీ సోదరులు అందరూ సామూహిక ప్రార్థనలు చేపట్టారు. దీంతో ముస్లిం సోదరులు అందరూ చిన్న, పెద్ద అనే తేడా లేకుండా కొత్త బట్టలను ధరించి ర్యాలీగా వేంపల్లెలోని నాలుగు రోడ్ల కూడలిలో ఉన్న మక్కా మర్కస్ మసీదు వద్ద నుండి ఈద్గాకు చేరుకున్నారు. అనంతరం మర్కస్ మదరాసా మౌలానా అబుబకర్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. ఈ సందర్భంగా ప్రార్థనలకు ముందు ముస్లిం సోదరులను ఉద్దేశించి మౌలానా మాట్లాడుతూ దేవుని పట్ల విశ్వాసాన్ని, భక్తిని చాటుకోవడమే ఈ పండుగ అసలు అంతరార్థం అన్నారు. ఇస్లామిక్ నియమాల ప్రకారం జంతువులను ఖుర్బానీ (బలి) ఇస్తారని తెలిపారు. ఈ మాంసాన్ని మూడు భాగాలుగా చేసి ఒక భాగం పేదలకు, మరో భాగం బంధుమిత్రులకు, ఇంకో భాగం తమ కుటుంబ సభ్యులకు పంపిణీ చేయాలని కోరారు. ముస్లింలు సోదరులు తమ జీవితకాలంలో ఒక్కసారైనా సౌదీ అరేబియాలోని మక్కా నగరానికి వెళ్లి హజ్ యాత్ర చేయాలని ఇస్లాం సూచిస్తున్నట్లు తెలిపారు. బక్రీద్ జరిగే మాసంలోనే ఈ పవిత్ర యాత్ర పరిపూర్ణమవుతుందని తెలిపారు. బక్రీద్ అనేది కేవలం జంతు బలి మాత్రమే కాదని మనిషిలోని అహంకారం, స్వార్థం, లోభం, ఈర్ష్యలను త్యజించి, దేవునిపై పరిపూర్ణ నమ్మకాన్ని ఉంచాలనే అంతరార్థం ఇందులో దాగి ఉందన్నారు. నమాజ్ అనంతరం అందరూ ఒకరినొకరు ఆలింగనం చేసుకుని ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అలాగే బంధువులు, స్నేహితులను ఇళ్లకు వెళ్లి విందును అరగించారు.

**చెన్నూరులో...** చెన్నూరు హజ్ హౌస్‌లో బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు



భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే పెద్ద సంఖ్యలో ముస్లింలు హజ్ హౌస్‌కు చేరుకుని ఈద్ నమాజ్‌లో పాల్గొన్నారు. అల్లాహ్ కృప సమస్త ప్రజలపై ఉండాలని, దేశంలో శాంతి సామరస్యాలు నెలకొనాలని ప్రార్థనలు గావించారు.మౌలానాలు బక్రీద్ పండుగ ప్రాముఖ్యతను వివరిస్తూ త్యాగం, సేవాభావం, సోదరభావం మానవ జీవితానికి ఎంతో అవసరమని సందేశం ఇచ్చారు. అల్లాహ్ ఆజ్ఞ మేరకు ప్రవక్త ఇబ్రహీం తన కుమారుడిని హలాల్ ఇవ్వడానికి సిద్ధపడగా అల్లాహ్ ఆయన భక్తికి మెచ్చుకొని ఆయన కుమారుడికి బదులుగా హలాల్ ఇచ్చేలా చేసిన సందర్భాన్ని స్మరించుకుంటూ ఈ పండుగను జరుపుకోవడం జరుగుతుందని వారు తెలిపారు. కుర్బానీ మాంసం( త్యాగం) పండుగ సందర్భంగా అల్లాహ్ పేరు మీద మేక, గొర్రె లేదా ఇతర జంతువులను హలాలు ఇస్తారు. దీనిని కుర్బాని అంటారని తెలిపారు. దానం చేయడం ఇలా అలాల్ మాంసంలో మూడు వంతుల భాగాన్ని పేదలకు, బంధువులకు దానం చేస్తారు. మిగిలిన భాగాన్ని తమ కుటుంబ సభ్యులు స్వీకరిస్తారు. దేవునిపై ఉన్న నమ్మకానికి ప్రతికగా తమకు ఇష్టమైన దానిని త్యాగం చేయడం ఆ ఆనందాన్ని వేదలతో పెంచుకోవడమే బక్రీద్ పండుగ యొక్క ప్రధాన ఉద్దేశమని మౌలాలి తెలిపారు. ప్రార్థనల అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.పండుగ నేపథ్యంలో హజ్ హౌస్ పరిసర ప్రాంతాల్లో పోలీసులు ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. ప్రజలు ప్రశాంత వాతావరణంలో పండుగను జరుపుకోవాలని అధికారులు సూచించారు. చిన్నారులు కొత్త దుస్తుల్లో సందడి చేయగా, కుటుంబ సభ్యులు కలిసి పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. బక్రీద్ సందర్భంగా పేదలకు ఆహార పదార్థాలు, దుస్తులు పంపిణీ చేస్తూ పలువురు దాతలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం విశేషం.

**గుత్తిలో...**

గుత్తి పట్టణం గురువారం ము స్లిం సోదరులు బక్రీద్ పండుగ ను అత్యంత భక్తి శ్రద్ధలతో జ రుపుకున్నారు.ఉదయమే మ సీదుకు వెళ్లి ముస్లిం సోదరు లందరూ కలసి అల్లాహు అక్బ ర్ అల్లహు అక్బర్,లా ఇలా హా ఇల్లల్లాహు అల్లాహు అక్బ ర్,అల్లాహు అక్బర్ వలిల్లా ఇ ల్హం,అంటూ తక్బీర్ పఠిస్తూ ఈద్గాకు చేరుకున్నారు.అనం తరం రెండు రకాత్ ల ఈదు ల్ అదాహ్ వాజిబ్ నమాజ్ చ దివారు.ఈ సందర్భంగా ఈద్గా వద్ద ఇమామ్ బక్రీద్ పండుగ ప్రాశస్త్యం గురించి తెలియజే శారు.ఈ సందర్భంగా ప్రపంచ మానవాళికి శుభం కలగాలని (దువా) ప్రార్థించారు. అనంత రం ఒకరికొకరు ఈద్ అల్ అ దాహ్ ముబారక్ శుభాకాంక్ష లు చెప్పుకున్నారు.ఈ పండుగలో అత్యంత ప్రాసస్థ్యం కలి గిన ఖుర్బానీని పేదలకు పంచి పెట్టారు.బక్రీద్ పండుగను పురస్కరించుకుని గుత్తి పట్ట ణం ప్రజలకు బక్రీద్ శుభాకాం క్షలు తెలిపినారు.



# యూత్ ను మాయ చేస్తున్న మమితా బైజు!

**- దూకుడు పెంచిన మమితా బైజు**
**- యూత్ లో పెరుగుతున్న క్రేజ్**
**- స్టార్ హీరోల ప్రాజెక్టులలో ఛాన్స్**
**- తమిళ .. మలయాళ సినిమాలతో బిజీ**

వెండితెరకి కథానాయికగా పరిచయం కావడం .. సక్సెస్ గ్రాఫ్ పెంచుకుంటూ వెళ్లడం .. స్టార్ హీరోల సరసన అవకాశాలను అందుకోవడం .. అంత తేలికగా జరిగిపోయే పనులేం కాదు. అందుకు తగిన ప్రతిభ ఉండాలి .. ఆ ప్రతిభకు తగిన అవకాశాలు .. గుర్తింపు రావాలి. వాటన్నింటినీ చాలా ఓపికగా సంపాదించుకుంటూ వచ్చిన బ్యూటీగా మమితా బైజు గురించి చెప్పుకోవాలి. ప్రస్తుతం తమిళ .. మలయాళ సినిమాలతో ఆమె చాలా బిజీ.


నిజానికి సినిమాలలో అవకాశాలను సంపాదించుకోవాలంటే గ్లామర్ ఉండాలి. అభినయం పరంగా ఆడియన్స్ మనసులు గెలుచుకోవాలి. అయితే మమితా బైజు అంతగా గ్లామరస్ రోల్స్ చేయలేదు. కానీ చేసిన రోల్స్ పై తనదైన ముద్ర వేస్తూ వెళ్లింది. తనలోని ప్రత్యేకమైన ఆకర్షణతో యూత్ చూపులను కట్టిపడేసింది. ఈ అమ్మాయి అందమంతా నవ్వులోనే ఉందని అందరూ అనుకునేలా చేసింది. అభిమానులుగా మారిపోయేలా మాయ చేసింది.

చిన్న చిన్న హీరోల సినిమాలలో కనిపిస్తూ వచ్చిన మమితా బైజు, ధనుశ్ తో 'కర' సినిమా చేసింది. విజయ్ సినిమా 'జన నాయగన్'లో కనిపించనుంది. సూర్య సినిమా 'విశ్వనాథ్ అండ్ సన్స్'తో పలకరించనుంది. ఇక ప్రదీప్ రంగనాథన్ జోడిగా మరో సినిమా చేయనునట్టుగా వార్తలు షికారు చేస్తున్నాయి. ఈ సినిమాకి నిర్మాత కూడా ప్రదీప్ రంగనాథన్ అనే అంటున్నారు. దీనింతటికీ కారణం సహజమైన ఆమె నటనకు యూత్ లో ఉన్న ఆదరణ అనే చెప్పాలి. చూస్తుంటే మమితా బైజు ఒక రేంజ్ లోనే చక్రం తిప్పేలా కనిపిస్తోంది కదూ.



# గ్రామాలకు సాధికారత కాన్సెప్ట్‌తో 'పెద్ది

'ప్రధాని మోదీ 'పెద్ది' గురించి అడిగారు. గ్రామాలకు సాధికారతను అందించే కాన్సెప్ట్‌తో ఈ సినిమా ఉంటుందని చెప్పాను. ఇది అందరినీ ఇన్‌స్పైర్ చేస్తూ లార్జ్ స్కేల్ థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్ ఇచ్చే సినిమాఅని రామ్ చరణ్ అన్నారు. ఆయన నటించిన యాక్షన్ డ్రామా చిత్రం 'పెద్ది'. బుచ్చి బాబు సానా



దర్శకత్వంలో మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు నిర్మించారు. ఈ సినిమా జూన్ 4న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.

జూన్ 3న ప్రత్యేక ప్రీమియర్‌లు ప్రదర్శించనున్నారు. ఈ నేపథ్యంలో చిత్ర బృందం ఢిల్లీలో ప్రెస్ మీట్ నిర్వహించింది. రామ్ చరణ్ మాట్లాడుతూ,'ఈ సినిమా కోసం మేమంతా ఎంతో నిజాయితీగా పనిచేశాం. ఇది చాలా గొప్ప ఎంటర్‌టైనర్. ప్రేక్షకులను ఇన్‌స్పైర్ చేసే సినిమా.

ఈ సినిమాను పిల్లలతో కలిసి థియేటర్లలో చూడండి. వాళ్లు చాలా ఇన్‌స్పైర్ అవుతారు. ఇది మట్టి వాసన ఉన్న కథ. భారతదేశంలోని అత్యుత్తమ ఆటగాళ్లు చాలామంది ట్రైబల్ ప్రాంతాల నుంచే వచ్చారు. ఇటీవల ప్రధాని మోదీని కలిసి నప్పుడు ఆయన ఒక ఆసక్తికరమైన విషయం చెప్పారు. వెస్ట్ బెంగాల్‌లో ప్రచారం చేస్తున్నప్పుడు కొంత మంది యువ కులు పైన జెర్సీ, కింద లంగోటా ధరించి కనిపించారని, వాళ్లు ఒక మారుమూల గ్రామం నుంచి వచ్చామని చెప్పారు.

దాదాపు 40 ఏళ్ల క్రితం ఆ గ్రామం నుంచి మొహమ్మద్ అనే వ్యక్తి భారత ఫుట్‌బాల్ జట్టుకు ఆడాడు. ఇప్పుడు అదే గ్రామం నుంచి 80 శాతం మంది ఫుట్‌బాల్ ఆడుతున్నారు. ఒక్క వ్యక్తి స్ఫూర్తి ఎంత పెద్ద మార్పు తీసుకురాగలదో అది చూపిస్తుంది. 'పెద్ది' కూడా అలాంటి ఒక కథ అని తెలిపారు.



# 15 ఏళ్లకే కోట్లకు పడగెత్తిన వైభవ్... ఆస్తి ఎంతో తెలుసా?

**- 15 ఏళ్లకే క్రికెట్‌లో సంచలనంగా మారిన వైభవ్ సూర్యవంశీ**
**- రూ.10 కోట్లకు పైగా చేరిన నికర ఆస్తి**
**- ముంబైలో ఖరీదైన ఫ్లాట్, లగ్జరీ కార్లు, కోట్ల రూపాయల కాంట్రాక్టులు**
**- స్పాన్సర్‌షిప్‌ల ద్వారా భారీగా పెరుగుతున్న సంపాదన**

ప్రస్తుతం భారత క్రికెట్ ప్రపంచంలో 15 ఏళ్ల యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ పేరు మారుమోగిపోతోంది. ఐపీఎల్ 2026 ఎలిమినేటర్ మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ (ఆర్ఆర్) తరఫున సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్‌హెచ్) పై కేవలం 29 బంతుల్లో 97 పరుగులు చేసి అందరి దృష్టినీ ఆకర్షించాడు. ఈ అద్భుత ప్రదర్శన తర్వాత అతని సంపాదన, నికర ఆస్తిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. చిన్న వయసులోనే ఈ యువ కెరటం రూ.10 కోట్లకు పైగా ఆస్తిని కూడబెట్టడం విశేషం.

ఐపీఎల్ ద్వారా కోట్ల ఆదాయం

2025 మెగా వేలంలో రాజస్థాన్ రాయల్స్ జట్టు వైభవ్‌ను రూ.1.1 కోట్లకు కొనుగోలు చేసింది. రెండో ఏడాది కూడా అదే మొత్తాన్ని జీతంగా అందుకుంటున్నాడు. దీంతో రెండేళ్లలో అతని ఐపీఎల్ జీతం రూ.2.2 కోట్లకు చేరింది. దీనికి అదనంగా ఆడిన ప్రతి మ్యాచ్‌కు రూ.7.5 లక్షల మ్యాచ్ ఫీజు లభిస్తుంది. ఇప్పటివరకు 22 మ్యాచ్‌లు ఆడిన వైభవ్‌కు కేవలం మ్యాచ్ ఫీజుల రూపంలోనే సుమారు రూ.1.65 కోట్లు అందాయి. అతని అద్భుత ఆటతీరు చూస్తుంటే, వేలంలో చెల్లించిన మొత్తం చాలా తక్కువ అనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

2025 ఐపీఎల్‌లో అత్యధిక స్ట్రైక్ రేట్ సాధించినందుకు బహుమతిగా రూ.17 లక్షల విలువైన టాటా కర్వ్ ఈవీ కారును గెలుచుకున్నాడు. రాజస్థాన్ రాయల్స్ సహ యజమాని రంజిత్ బర్తకూర్ అతనికి మెర్సిడెస్ బెంజ్ కారును బహుమతిగా ఇచ్చినట్లు సమాచారం. 2026 అండర్-19 ప్రపంచ కప్ ఫైనల్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచినందుకు అప్పటి బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ నుంచి రూ.50 లక్షల నగదు బహుమతి కూడా అందుకున్నాడు.

ఆస్తులు.. ఖరీదైన బహుమతులు

క్రికెట్ ఆదాయంతో పాటు వైభవ్‌కు విలువైన ఆస్తులు కూడా ఉన్నాయి. ముంబైలో సుమారు రూ.2.5 కోట్ల నుంచి రూ.3 కోట్ల విలువ చేసే విలాసవంతమైన అపార్ట్‌మెంట్‌ను అతను కొనుగోలు చేశాడు. బీహార్‌లోని సమస్తిపూర్ జిల్లా తాజ్‌పూర్‌లో ఉన్న అతని పూర్వీకుల ఇంటి విలువ కూడా రూ.40 లక్షల నుంచి రూ.60 లక్షల వరకు ఉంటుందని అంచనా.



స్పాన్సర్‌షిప్‌లతో రెట్టింపు ఆదాయం

ఐపీఎల్ జీతం, మ్యాచ్ ఫీజులు, ఆస్తులు, బహుమతుల విలువ కలిపి సుమారు రూ.7 కోట్లుగా ఉన్నప్పటికీ, వైభవ్‌కు పెరుగుతున్న స్పాన్సర్‌షిప్ ఒప్పందాలు అతని నికర ఆస్తిని గణనీయంగా పెంచుతున్నాయి. వివిధ బ్రాండ్లకు అంబాసిడర్‌గా వ్యవహరించడం ద్వారా వస్తున్న ఆదాయంతో అతని మొత్తం నికర ఆస్తి విలువ రూ.10 కోట్లు దాటి ఉంటుందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. కేవలం 15 ఏళ్ల వయసులోనే ఈ స్థాయిలో సంపాదించడం అతని ప్రతిభకు, భవిష్యత్తుకు నిదర్శనంగా నిలుస్తోంది.



# సినర్‌కు షాక్

**- రెండో రౌండ్లో అనూహ్య ఓటమి**
**- అర్జెంటీనా చిన్నోడు జువాన్ సంచలనం**
**- ఫ్రెంచ్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ 2026**

**పారిస్ (ఫ్రాన్స్) :** వరుసగా ఐదు ఏటీపీ మాస్టర్స్ 1000 టైటిల్స్ సొంతం. ప్రపంచ నం.1 ర్యాంక్. టైటిల్ వేటలో ప్రత్యర్థి కార్లోస్ అల్కరాస్ గాయంతో దూరం. ఇక ఫ్రెంచ్ ఓపెన్‌లో జానిక్ సినర్ (ఇటలీ)కి ఎదురులేదు అనుకున్నారు. పురుషుల సింగిల్స్‌లో ఒక్క సెట్, సింగిల్ సర్వ్ కోల్పోకుండా తొలి రౌండ్లో అలవోక విజయం సాధించిన జానిక్ సినర్‌కు ఫైనల్ వరకు పోటీ నల్లేరుమీద నడకే అనిపించింది. కానీ రెండో రౌండ్లోనే టాప్ సీడ్ ఆటగాడికి అర్జెంటీనా ఆటగాడు చెక్ పెట్టాడు. ఐదు సెట్ల పాటు సాగిన మారథాన్ మ్యాచ్‌లో సినర్‌పై జువాన్ మాన్యువెల్ సంచలన విజయం సాధించాడు. 6-3, 6-3తో సినర్ వరుస సెట్లలో గెలుపొందాడు. కానీ మూడో సెట్లో సినర్‌కు ఊహించని పోటీ ఎదురైంది. 7-5, 6-1, 6-1తో అర్జెంటీనా ఆటగాడు అద్భుతమే చేశాడు. ఏకంగా ఎనిమిది సార్లు సినర్ సర్వ్‌ను బ్రేక్ చేసిన జువాన్.. వరల్డ్ నం.1ను చిత్తుగా ఓడించాడు. 14 ఏస్‌లు, 5 బ్రేక్ పాయింట్లతో జువాన్ మెరువగా.. 5 ఏస్‌లు, 7 డబుల్ ఫాల్ట్స్, ఐదు బ్రేక్ పాయింట్లకే సినర్ పరిమితం అయ్యాడు. పాయింట్ల పరంగా 119-139తో సినర్ తేలిపోయాడు. అనూహ్య ఓటమితో సినర్ ఫ్రెంచ్ ఓపెన్ టైటిల్ వేటకు రెండో రౌండ్లోనే బ్రేక్ పడింది. రెండో సీడ్ అలెగ్జాండర్ జ్వెరెవ్ (జర్మనీ)6-4, 6-2, 6-2తో వరుస సెట్లలో చెక్ రిపబ్లిక్ ఆటగాడు థామస్‌పై విజయం సాధించాడు. 15వ సీడ్ కాస్పర్ రూడ్ 6-3, 6-2, 6-4తో సెర్బియా ఆటగాడు హమద్‌పై వరుస సెట్లలో గెలుపొంది మూడో రౌండ్‌కు చేరుకున్నాడు.

# అంగరంగ వైభవంగా

# రెండవ రోజు మహానాడు - 2026"

- ఎన్టీఆర్ ఆశయాల సాధనకే మహానాడు లక్ష్యం
- పండుగను లైవ్‌లో వీక్షించిన టీడీపీ శ్రేణులు!



**పులివెందుల -సూర్య వాస్తవం:**

తెలుగుదేశం పార్టీ (టీడీపీ) మహానాడు రెండవ రోజు కార్యక్రమాలు పులివెందుల టిడిపి కార్యాలయంలో బీటెక్ రవి అధ్యక్షతన క్లస్టర్లలో హైబ్రిడ్ పద్ధతిలో ఘనంగా జరిగాయి. పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ జయంతి సందర్భంగా నిర్వహించిన ఈ పసుపు పండుగలో భాగంగా అభివృద్ధి, సంక్షేమం, రాజకీయ తీర్మానాలపై ముఖ్య నేతలు ప్రసంగించారు.వాటిలోభాగంగా యుగపురుషుడు, విశ్వ విఖ్యాత నట సార్వభౌముడు, నందమూరి తారక రామారావు 103వ జయంతి సందర్భంగా గురువారం పులివెందుల పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హైబ్రిడ్ విధానంలో రెండవరోజు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుల కోసం ఏర్పాటు చేసిన భోజన ఏర్పాట్లను బీటెక్ రవి మరియు అక్కులుగారి విజయ్ కుమార్ రెడ్డి వీక్షించారు. ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ...తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "పసుపు పండుగ మహానాడు కేవలం పార్టీ సమావేశం మాత్రమే కాదని, తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక అని, పార్టీ సిద్ధాంతాలను గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేయాలని, ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.మహానాడు కార్యక్రమానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు భారీ సంఖ్యలో హాజరై పసుపు పండుగ వాతావరణాన్ని సృష్టించారు.పసుపు జెండాలతో అలంకరించిన సభా ప్రాంగణం, భారీ ఫ్లెక్సీలు, పార్టీ నినాదాలు, నాయకుల సందేశాలతో కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. రాష్ట్రస్థాయి మహానాడును వర్చువల్ విధానంలో ప్రత్యక్ష ప్రసారం చేయడంతో కార్యకర్తలు పార్టీ తీర్మానాలు, భవిష్యత్ కార్యాచరణ, ప్రజా సమస్యలపై జరుగుతున్న చర్చలను ఆసక్తిగా వీక్షించారు. భారీ ఎల్ఈడి స్క్రీన్ల ద్వారా మహానాడు ప్రసంగాలను తిలకిస్తూ కార్యకర్తలు కరతాళ ధ్వనులతో నాయకత్వానికి మద్దతు తెలిపారు. తెలుగు జాతి ఆత్మగౌరవానికి ప్రతీక ఎన్టీఆర్" అంటూ కార్యకర్తలు నినాదాలు చేశారు. మహానాడు కేవలం పార్టీ సమావేశం మాత్రమే కాదని, తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక అని, పార్టీ సిద్ధాంతాలను గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేయాలని, ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి శ్రేణులు మహిళలు కార్యకర్తలు శ్రేయోభిలాషి తదితరులు పాల్గొన్నారు.

**వేములలో...** తెలుగుదేశం పార్టీ హైబ్రిడ్ మహానాడు



కార్యక్రమాన్ని పులివెందుల నియోజకవర్గంలోని వేముల మండలంలో పండుగ వాతావరణం లో ఘనంగా నిర్వహించారు. టీడీపీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారథి రెడ్డి, వేముల మండల టీడీపీ ఇంచార్జ్ బ్రహ్మయ్య ఆధ్వర్యంలో క్లస్టర్-6 వేముల శివాలయం సమీపంలోని టీటీడీ కళ్యాణమండపం వద్ద మండల నాయకులు, కార్యకర్తలతో కలిసి డిజిటల్ మహానాడును పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి , పులివెందుల జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డి , వెంపల్లె టీడీపీ ఇంచార్జ్ అజ్జుగుట్ట రఘు నాథరెడ్డి వీక్షించడం జరిగింది.అనంతరం ఎన్టీఆర్ జన్మదినం సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతం, రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంపై నాయకులు కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. మహానాడు ప్రసంగాలు కార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయి. ఈ కార్యక్రమంలో వేముల మండల టిడిపి నాయకులు గ్రామ ప్రజలు మహిళ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**సింహాద్రిపురంలో...** తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా



నిర్వహిస్తున్న 'హైబ్రిడ్ మహానాడు' కార్యక్రమంలో భాగంగా పులివెందుల నియోజకవర్గం సింహాద్రిపురం మండలం నా స్వగ్రామంలోని గెస్ట్ హౌస్‌లో డిజిటల్ మహానాడు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని తుంగభద్ర ప్రాజెక్టు హైలెవెల్ కెనాల్ చైర్మన్ ,సింహాద్రిపురం మండల టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి జోగిరెడ్డి , పులివెందుల నియోజకవర్గ క్లస్టర్ ఇంచార్జ్ మారెడ్డి భరత్ రెడ్డి క్లస్టర్-01 సింహాద్రిపురం మండల నాయకులు, కార్యకర్తలతో కలిసి ఉత్సాహంగా వీక్షించారు. ఈ కార్యక్రమంలో సింహాద్రిపురం మండల క్లస్టర్ ఇంచార్జ్ శ్రీధర్ రెడ్డి , పులివెందుల టీడీపీ సోషల్ మీడియా ఇంచార్జ్ వర్ధన్ రెడ్డి , టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం స్వర్గీయ ఎన్టీఆర్ జన్మదినం సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

**తొండపాడులో...** గుత్తి మండలం తొండపాడు గ్రామం లోని



కళ్యాణ మండపం నందు 8 క్లస్టర్ నిర్వహించిన మహానాడు రెండవ రోజు సందర్భంగా ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా జోన ల్ కోఆర్డి నేటర్ రెడ్డప్ప శ్రీనివాసరెడ్డి మరియు జిల్లా అధ్యక్షులు పూల నా గరాజు మరియు గుంతకల్ నియోజ కవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం మరియు ఆయన తన యుడు యువనేత గుత్తి మరియు పామిడి ఇన్చార్జ్ గుమ్మనూరు ఈశ్వ ర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎ మ్మెల్యే గుమ్మనూరు జయరాం మా ట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చం ద్ర బాబు నాయుడు పిలుపుమేరకు ఎవరి క్లస్టర్ పరిధిలో వారు వర్చువ ల్ పద్ధతిలో మహానాడు నిర్వహిం చుకోవాలని ఒక్క పిలుపు ఇవ్వగా నే ఈ డిజిటల్ మహానాడు కార్యక్ర మాన్ని విజయవంతంగా పూర్తి చేసి ఘన విజయం చేసిన ప్రతి ఒక్క టీ డీపీ కుటుంబ సభ్యులకి నా హృద యపూర్వక ధన్యవాదములు తెలి పారు అలాగే రెడ్డప్ప శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ నారా చంద్రబాబు నా యుడు అంటేనే అభివృద్ధి ఇందులో భాగంగా గుంతకల్ నియోజకవర్గం లో గడిచిన రెండేళ్లలోనే ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరియు ఆ యన తనయుడు గుమ్మనూరు ఈ శ్వర్ పెద్ద ఎత్తున నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించారు.ఈ రెండేళ్ల కాలంలోనే ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టి నియోజకవర్గాన్ని అ భివృద్ధి పథంలో నడపడం జరిగింది అని తెలిపారు.అనంతరం పూల నా గరాజు మాట్లాడుతూ ఈ మహానా డు సందర్భంగా ఈ కార్యక్రమాన్ని త మ ఇంటి పండుగగా భావించి విజ యవంతం చేసిన ప్రతి ఒక్క టిడిపి నాయకుడు కార్యకర్తకి హృదయ పూర్వక ధన్యవాదాలు టిడిపి అంటే నే ఎప్పటికీ ఒక పెద్ద కుటుంబమని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్య క్రమంలో గుత్తి పట్టణ మరియు మం డల టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**వేంపల్లెలో...**స్థానిక పట్టణంలోని తెలుగుదేశం పార్టీ మహానాడు



కార్యక్రమాలు జోరుగా సాగుతున్నాయి. పట్టణంలోని ఎస్ఎన్ఆర్ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన హైబ్రిడ్ మహానాడు కార్యక్రమాన్ని పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ (బీటెక్ రవి), జడ్పీటీసీ మారెడ్డి లతారెడ్డి తదితర ముఖ్య నేతలతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి అధికారికంగా ప్రారంభించారు. వేంపల్లి మండల పరిధిలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలిరావడంతో కళ్యాణ మండపం పసుపుమయంగా మారింది. ఈ సందర్భంగా దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్‌చార్జ్ బీటెక్ రవి మాట్లాడుతూ కార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని నింపారు. వచ్చే మహానాడు నాటికి వేంపల్లిలో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేస్తామని ఆయన ఈ వేదికగా హామీ ఇచ్చారు. అలాగే వేంపల్లి పట్టణ ప్రజలకు అవసరమైన అన్ని రకాల అభివృద్ధి పనులను ప్రాధాన్యత క్రమంలో చేపడతామని, పాపాగ్ని నదికి నీటిని విడుదల చేసి ఈ ప్రాంత నీటి సమస్యను పరిష్కరిస్తామని బీటెక్ రవి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల పరిశీలకులు రఘునాథ్ రెడ్డి, కన్వీనర్ రామముని రెడ్డి, రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ జగన్నాథ్ రెడ్డి, బాలస్వామి రెడ్డి, పట్టణ అధ్యక్షుడు నామా వేమకుమార్, టౌన్ క్లస్టర్ ఇన్‌చార్జ్ మహమ్మద్, మండల ఉపాధ్యక్షుడు పసుపులేటి వీరభద్ర, సింగారెడ్డి శివకృష్ణారెడ్డి, దేవర్ల చంద్రశేఖర్ రెడ్డి, డక్కా రమేష్, దేవస్థాన చైర్మన్లు వెంకటస్వామి, పీవీ రమణ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు



**పులివెందుల -సూర్య వాస్తవం :**

పులివెందుల టిడిపి కార్యాలయంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మహానాడు కార్యక్రమాల్లో భాగంగా గురువారం నందమూరి తారక రామారావు జన్మదినాన్ని పురస్కరించుకొని టిడిపి సీనియర్ నాయకుడు మద్దూరు వెంకటరామిరెడ్డి, ఆక్కుల విజయ్ కుమార్ రెడ్డి, టిడిపి శ్రేణులు నాయకులు కలిసి నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలవేసి ఆయన సేవలను స్మరించుకుంటూ ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ...కృషి ఉంటే మనుషులు ఋషులౌతారు. మహాపురుషులౌతారు" అనే మాటకు నిలువెత్తు నిదర్శనం అన్న ఎన్టీఆర్. తెలుగు ప్రజల ఆరాధ్యుడు, విశ్వ విఖ్యాతుడు, మహామనిషి శ్రీ నందమూరి తారక రామారావు 103వ జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పిస్తున్నామని, 1923 మే 28న కృష్ణా జిల్లా నిమ్మకూరులో జన్మించిన ఆయన తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన కారణజన్ముడు. సినీ వినీలాకాశంలో రాముడుగా, కృష్ణుడుగా చెరగని ముద్ర వేసిన ఆయన రాజకీయ రంగంలో ధృవతారగా వెలిగారు. తెలుగు ప్రజల జీవితాల్లో పెను మార్పులు తెచ్చిన ఆధునిక సంఘ సంస్కర్త ఆయన. ఆ యుగ పురుషుడికి మరొక్కమారు శ్రద్ధాంజలి ఘటిస్తున్నామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు

**కర్నూల్‌లో...**



మంగళగిరిలోని రాష్ట్ర తెలుగుదేశ పార్టీ కార్యాలయంలో గురువారం జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహానాడు కార్యక్రమం లో విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ఇతర అతిరథ మహారథులు రాష్ట్ర సాయి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వై.నాగేశ్వరరావు యాదవ్ మాట్లాడుతూ :- బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి దివంగత మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు మరియు ప్రఖ్యాత సినీ నటుడు నందమూరి తారక రామారావు జయంతి ని పురస్కరించుకొని ప్రతిఏటా మహానాడు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఎన్టీఆర్ కేవలం 9 నెలల వ్యవధిలోనే కాంగ్రెస్ పార్టీని ఓడించి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి అయ్యారు. ఆయన మూడు పర్యాయాలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేశారు.సంక్షేమ పథకాలు, పాలనా సంస్కరణలలో భాగంగా రూ.2 కేజీ బియ్యం: పేదలకు రూ.2 కిలోల చొప్పున బియ్యం అందించే పథకాన్ని ప్రవేశపెట్టారు. సంస్కరణలు: మండల వ్యవస్థను తీసుకురావడం ద్వారా పరిపాలనను గ్రామీణ స్థాయికి చేరువ చేశారు.మహిళా సాధికారత: మహిళలకు ఆస్తిలో సమాన హక్కులు కల్పిస్తూ చట్టాలు చేశారు. ప్రభుత్వ ఉద్యోగాలలో మహిళలకు రిజర్వేషన్లు ప్రవేశపెట్టారు. పేదలకు పక్కా గృహాలు, జనతా వస్త్రాలు వంటి పథకాలతో సామాన్యుడి గుండెల్లో శాశ్వత స్థానం సంపాదించుకున్నారు. తరాలు మారుతున్న తెలుగు నేల ఉన్నంత వరకు ఎన్టీఆర్ అనే మూడు అక్షరాలు ఒక శక్తి గా నిలిచే ఉంటాయి. ఆయన అడుగుజాడలలో జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో టీడీపీ ప్రభుత్వం పేదలకు సంక్షేమ పథకాలను అందించడంలో రాజీలేని నాయకత్వం వహిస్తూ ప్రజా సంక్షేమం, విజన్ రాబోవు తరాల వారికీ బంగారు భవిష్యత్తు ను అందించే మహానాయకుడు మన చంద్రబాబు నాయుడు . ప్రత్యేక ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన అనంతరం రాష్ట్రాభివృద్ధి కొరకు అహర్నిశలు శ్రమించే శ్రామికుడు మన ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు.టీడీపీ కార్యకర్తలందరు ఇదే ఉత్సాహంతో తెలుగుదేశం పార్టీ కోసం ప్రజల సంక్షేమం కోసం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

**పామిడిలో...** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, నందమూరి



తారక రామారావు జయంతి వేడుకను తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. టిడిపి నాయకులు అందరు కలిసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు టిడిపి నాయకులు మాట్లాడుతూ, స్వర్గీయ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, పద్మశ్రీ డా.నందమూరి తారక రామారావు మరువలేని ఒక మహా నాయకుడు, గొప్ప వ్యక్తి అని అన్నారు. తెలుగు భాష, సంస్కృతి, సంప్రదాయాల పట్ల అపారమైన గౌరవం కలిగిన వ్యక్తి అని, దేశవ్యాప్తంగా తెలుగు జాతికి ప్రత్యేక గౌరవం తీసుకొచ్చిన మహనీయుడు ఎన్టీఆర్ అని అన్నారు.తెలుగు వారి జీవితాల్లో చెరిగిపోన ఆయన ఆశయ సాధన చేయాలన్నారు. తెలు చిరస్థ మహానటుడు, ఆత్మగౌరవ ప్రతీక, పేద ప్రజల ఆశాకిరిణ రామారావు గారి 103 వ జయంతి వేడుకలు పట్టణం ఎన్టీఆర్ విగ్రహం వద్ద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.నాయకులు ర్యాలీగా ఎన్టీఆర్ సర్కిల్ నుండి బయలుదేరి ఎద్దులపల్లి సర్కిల్ మీదుగా తెలుగుదేశం పార్టీ కార్యాలయం వరకు ర్యాలీగా రావడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులతోపాటు అభిమానులు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**డోన్‌లో...** చివరిరోజు మహానాడు కీ.శే స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా డోన్ పట్టణంలో ఎం.ఎస్.ఆర్ క్యాంప్ కార్యాలయం నందు నిర్వహించిన



నందమూరి తారక రామారావు "జయంతి వేడుకలు" ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి డోన్ నియోజకవర్గ టిడిపి నాయకులతో కలిసి "తెలుగుదేశంపార్టీ జెండాను ఆవిష్కరించి" , నందమూరి తారక రామారావు గారి "విగ్రహమునకు పూలమాల" వేసి "కేక్ కటింగ్" చేశారు. అదేవిధంగా ఎం.ఎస్.ఆర్ యూత్ డోన్ పట్టణంలో ఐటిఐ దగ్గర ఉన్నటువంటి నందమూరి తారక రామారావు విగ్రహమునకు పూలమాల వేసి నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎం.పి.పి ఆర్.ఈ.రాఘవేంద్ర, సీనియర్ టిడిపి నాయకులు పోలూరు రాఘవరెడ్డి, రాష్ట్ర బెస్తా కార్పొరేషన్ డైరెక్టర్ ప్రజావైద్యశాల బెస్తా మల్లిఖార్జున, బేతంచేర్ల సింగిల్ విండో చైర్మన్ ఉన్నాం చంద్రశేఖర్, సీనియర్ టిడిపి నాయకులు గంధం శ్రీనివాసులు, గండికోట రామసుబ్బయ్య, అడ్వకేట్ మధుసూధన్ గౌడ్, సీనియర్ టిడిపి నాయకులు శేషావలి చౌదరి, సీనియర్ టిడిపి నాయకులు బుగ్గనపల్లె రమేష్, సీనియర్ టిడిపి నాయకులు ఎర్రమల నాయుడు, ఉంగరానిగుండ్ల మద్దయ్య, ఉంగరానిగుండ్ల రాముడు, నారాయణస్వామి, నంద్యాల మధు, కొచ్చెరువు నాగన్న, నాగేశ్వర రెడ్డి, చక్రపాణి గౌడ్, సిటి కేబుల్ కిరణ్, జలదుర్గం సలాం, అడ్వకేట్ కె.జి.చంద్రశేఖర్, అడ్వకేట్ మంగమూరి శ్రీనివాసులు, అడ్వకేట్ విజయ్ కుమార్, అడ్వకేట్ మధన గోపాల్, అడ్వకేట్ మాధవ స్వామి, అడ్వకేట్ రామచంద్రుడు, అడ్వకేట్ రామచంద్ర, కొసనపల్లె రామాంజనేయులు, సిద్దారెడ్డి, రామకృష్ణ, చనుగొండ్ల కాశీ విశ్వనాథ్ మరియు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS ADDRESS : # DOOR NO-4-29-A-19-12-, DONTHI STREET, MADANAPALLI, ANNAMAYYA, CHITTOOR, ANDHRA PRADESH - 517325. CELL : 9948461699 ( ASSOCIATE EDITOR -Mohammad Shafi Ahamad )